ఆంధ్ర సాహిత్య పరిషత్పత్రిక -

సంపుటి 44 మన్మథ నామ సంవత్సరము - మాఘ-ఫాల్గునములు సంచిక-6

శ్రీ

ఆంధ్రసాహిత్యపరిషత్పత్రిక

(Journal of the Telugu Academy)

చందా సంవత్సరమునకు మూఁడు రూపాయలు

సంపుటము ౪౪ { మన్మథ సంవత్సరము / మాఘ-ఫాల్గుణమాసములు } సంచిక [illegible]

పునః కటాక్షము

వద్దిపర్తి చలపతిరావు

1

ఉ. దేవిరొ! వీణపై మునుఁగు
దీయుము; మెట్టులు గీలుకొల్పి యా
తావులు తీవులన్ మిస మి
టారము సేయుము; మూఁగగొన్న ప్రాఁ
దీవియలన్ జగాజిగిని
దీర్పుము; తేకులు వేయి విచ్చి నా
పూవుపెడంద దీయములు
పొంగులు వాఱఁగ మీటుమీ శ్రుతుల్.

2

ఉ. శాపము దీఱె నీదగు ప్ర
సాదము పైకొని నేఁడు కావ్య మా
లాపము సేయఁగాఁ దెలుఁగు
లం దలకొంటిని; నేనె నీవుగా
రూ పొడఁగూర్చి, నా పలుకు
టవ్వలు అవ్వలు గాక బానలోఁ
దీపులు చేఁపగా ననుమ
తింపుము; తేఁన్చుకొనన్ సుధాత్ముఫల్.

3

చ. రగిలిచి ఎన్నఁడో మధుర
        రాగము నీ పదరక్తిమన్; దదా
దిగ నది యొక్కటే బ్రతుకు
        తీపిగ నే దిగఁద్రావికొంటి; ఈ
సెగపొగ లైన నెవ్వగల
        చిచ్చులలందున నేఁ డదొక్కటే
దిగఁబడిపోయె, నింత తడి
        తీయని గుండియలోని పచ్చిగా

4

ఉ. ఆ పసిపచ్చిదయే యిపుడో
        కంతలు మోసులువెట్టి, పూఁతలున్
బూపలుఁ గమ్మ కమ్మవల
        పుల్ బులిపించెడి తేనెకై పుతీ
తీపులకై తగా బ్రతుకుఁ
        ద్రేన్చుకొనన్; వడగాడ్పుదెబ్బలం
దూపిరిగొన్నటుల్ దివుట
        లూరును నీ పదదోహదంబులన్.

5

మ॥ ప్రకృతిన్ బన్నిన వన్నియల్ వెలిసిపో
        వన్ గాసె నీ దివ్యవ
ర్ణకళల్ పున్నమపండువెన్నెలలు—దా
        నన్ మంగళస్నాత మ
ట్లోక శుద్ధం బగు సత్పదార్థమునఁ గా
        య్యుం గొన్న నా చూడ్కి ము
క్కుకు నూపై తెర తేర నిన్ను నఁ గ
        న్గొనాగ నీ నాఁటికిన్

శ్రీమద్రామాయణము - మానవత్వప్రతిష్ఠ

శ్రీ భమిడి సత్యనారాయణశర్మ.

వానునికిఁ దన కామసుఖమునకై దివ్యచందన మర్పించి పూజించిన
కుబ్జను భగవానుఁ డామె వక్రతను బోఁగొట్టి సర్వసౌఖ్యము లబ్బఁజే
యుటయే కాక సర్వయాదవవినాశమునం దా త్రివక్రకుమారుఁ డగు
యుపశ్లోకుని రక్షించి లోకమునకు మేలొసంగుటకై వానిని నియ
మించెను. ఇంతకన్న నా కామశక్తియందలి దైవకాఙ్క్షన పరిణామము
లకు వేఱు నిదర్శన మేమి కావలెను! కావున నీ తీరున మానవునియొ
క్కయు, మనుష్యలోకముయొక్కయు, సముద్ధరణముకొఱకై మాన
వులై యీలోకమునందుఁ జిరకాలము నివసించిన శ్రీరామ శ్రీకృష్ణా
దుల చరిత్రములందుఁ గేవలదైవమునుగూర్చియే ప్రతిపాదింపఁబడినచో
నయ్యవి యెటుల మానవాదర్శకములై సంగతార్థములు కాఁగలవు!
ఈశ్వరుఁడే సృష్టియంతయుఁ బలురకములుగ భావించి భావించి తుదకు
మానవుని సృజించి యావిష్కరించి కృతార్థుఁ డయ్యె నని వ్యాసభట్టా
రకుఁ డీ తీరున నిరూపించియుండెను.

శ్లో. "సృష్ట్వా పురాణి వివిధాన్యజయాత్మశక్త్యా
వృక్షాన్, సరీసృప, పశూన్, ఖగ, దంశ, మత్స్యాన్
తైస్తై రతుష్టహృదయః పురుషం విధాయ
బ్రహ్మావలోక ధిషణం ముద మాప దేవః".

(శ్రీమద్భాగవతము).

"బ్రహ్మావలోక ధిషణం పురుషం విధాయ" యనుటలోఁ గల
స్వారస్య మేమి! ఈశ్వరతాదాత్మ్యము నొందఁగలవాఁడీ సృష్టియందు
మానవుఁ డొక్కఁడే! అట్టి యవాఙ్మానసగోచర మగు నద్వయానం
దపదవి దేవతలకుఁగూడ నగమ్యము! వారు "క్షీణే పుణ్యే మర్త్య

లోకం విశంతి" పుణ్యభోగానంతర మీ మర్త్యలోకమునందుఁ బుట్టి వేద బోధిత కర్మల నీశ్వరార్పణముగ నాచరించి, జ్ఞానవైరాగ్యసిద్ధిని గాంచి మోక్షము నందవలెను గాని వేఱొండుమార్గము లేదని మనకుఁ బ్రమాణగ్రంథ మగు గీత చెప్పుచున్నది. అట్టి నిరతిశయపదవి సాధించుట యెటులనో మానవునకుఁ జూపుటకే శ్రీరామచంద్రుఁడు చిన్ననాఁట నుండి మహర్షులసాంగత్యమునందుఁ బరిపక్వహృదయుఁడై కామక్రోధ లోభమోహమదమాత్సర్యములను దన యింద్రియ నిగ్రహశక్తిచే గెలిచి వేద ధర్మానుష్ఠానమును బదునాలుగువత్సరము లరణ్యములందు ఋష్యాశ్రమములందును బరిపూర్ణముగఁ దెలిసికొని యాచరించినధీరుఁడు. కావుననే యాతఁడు భగవంతుఁ డయ్యెను. రావణసంహారానంతర మాతఁ డొకవంక "ఆత్మానం మానుషం మన్యే రామం దశరథాత్మజం" అని యెలుఁగెత్తి చెప్పుచున్నను "కాదు! కాదు! నీవు సాక్షాద్భగవంతుఁడ" వని బ్రహ్మరుద్రేంద్రాదులు నిర్ణయించి ప్రబోధించిరి! "తత్త్వమసీ" త్యాదివాక్యములచే మన కుపనిషత్తులు, భగవద్గీతలు, బ్రహ్మసూత్రములు మున్నగు గ్రంథరాజములు నిరంతర మెన్నివిధముల నీవు బ్రహ్మముగాని వేఱొండుగా వని బోధించుచున్నను మన కట్టి యఖండ వైరాగ్యజ్ఞానాదులు కలుగుచున్నవా? లేదు!, ఎందుచేత? మన హృదయమునం దావరించిన యజ్ఞానము, కామ, క్రోధాదులు, మన కట్టి స్వస్వరూపజ్ఞానమును గలుగనిచ్చుటలేదు. అయోధ్యాకాండారణ్యకాండ కిష్కింధాకాండలయందు శ్రీరాముఁడుగూడఁ బూర్తిగ నిర్జితకాముఁడు గాకుండె ననియే మనకు వాల్మీకి చెప్పుచుండెను. భవభూతి యనినటుల "అశిథిలపరిరంభవ్యాపృతైకైకదోష్ణోః" యని యాతఁడు సీతమ్మకౌఁగిళులందుఁ జొక్కుచుండి సంతకాల మాయుదారమూర్తి కామము నెటుల జయించె నని చెప్పఁగలము! పైఁగ నామె వియోగమువలన నాతఁడు దుర్భరసంతాపముఁ జెందుచు మిక్కిలి

డగు సుగ్రీవునియాలస్యమున కాతనిఁ జంపుదు నని కబురువెట్టిన
అట్టి కామముచే శ్రీరాముఁడు సీతావియోగదుఃఖము భరింపఁజాల
చచ్చు నని యేకదా మూర్ఖుఁ డగు రావణుఁ డామెను హరించెను! కా
రావణసంహారానంతర మా రామచంద్రుని గమనికను గమనింపుఁడ
నిజముగ శ్రీరామునియుద్రేకమును గుర్తించినచో రావణసంహా
నంతర మాతఁడు ముందుగ సీతవద్దకుఁ బోవుటగాని సీతను దనవద్ద
దెమ్మనుటగాని జరిగించియుండవలెనుగదా! అటుల నాతఁ డొనరించెన
ముందుగ విభీషణునికి లంకారాజ్య పట్టాభిషేక మొనరింపఁజేసి యాత
యనుమతిని గైకొని యాంజనేయుని బంపి సీతకుఁ దన విజయవా
నెఱింగింపఁజేసి యామె యొకవంకఁ దన తాపసిరూపముతో శ్రీ
ముని దర్శింపవలె నని యున్నదన్నను సరకుఁగొనక నామెకు విభీష
స్త్రీలచే శృంగార మొనరింపఁజేసి యుద్ధభూమికి రావించి తుదకుఁ గ
కఠోరోక్తులచే నామెను బూర్తిగ నొప్పించెనేగాని యామెను స్పృశిం
నైనలేదుసరికదా, యొక్క యనునయవాక్యమునైన శ్రీరాముఁ
పలుకలేదు! తుద కగ్నిముఖమునఁ బవిత్రయైన యామెనుగూ
"కానిందు బ్రహ్మరుద్రేంద్రాదు లగు పెద్దలు మీరు చెప్పుచున్నా
గావున నేను బరిగ్రహింతు" నని చెప్పి యామెను దిరుగఁ బరిగ్రహించె
కాని యా త్రిలోక సుందరియుఁ బరమపతివ్రతయు నగు భార్యకొఱ క
యావేదన చెందిన శ్రీరాముఁ డారీతి నామెను నిరాకరించుట గాంచినచ
నాతఁడు నిర్జితకాముఁ డని వేఱుగ దుందుభులు మ్రోయింపవలెనా! నే
నేఁటి మహాత్ములవలెఁ బత్రికలలోఁ బ్రకటింపవలెనా ! కావున శ్రీ
ముని జితకామత యనన్యసామాన్యము! అద్వితీయము! శుక, భీష్మా
జనేయాదులు శ్రీరామ శ్రీకృష్ణులకు మ్రొక్కి రనుట కాశ్చర్యమేమి
"వికారహేతౌ సతి విక్రియంతే ఏషాం న చేతాంసి త యేవ ధీరాః" అ
నాఁడు కాళిదాసు. అందుచేతనే యారాజచంద్రుని దైవముగ దేవత

గుర్తించిరి. మానవులు నేటికిని బూజించుచున్నారు. అద్దానిని గాంచియే, రాముని ప్రవర్తన మంతయు నొక నాటకముగాఁ గొందఱు గ్రంథకర్తలు వర్ణించిరి.

అధ్యాత్మరామాయణాదిగ్రంథములందు శ్రీరామునిచర్య లన్నియుఁ గేవల మాభాసమాత్రములుగా నిర్ణయించి యాతనిపాత్రము నొక మనుష్యవేషమును ధరించిన శ్రీమహావిష్ణువుగా నందు సంతరించిరి. అతఁడు మనుష్యజన్మ లీలామాత్రముగ నెత్తె ననియుఁ బ్రతిక్షిప్త సమస్యయందు నా యుదారుఁడు "నేను విష్ణువు, నీవు లక్ష్మివి మన మిద్దఱ మీ నాటక మాడుటకై యీ వేషములను ధరించితి"మని సీతారాము లనుకొనుచుండిన ట్లందు లిఖింపఁబడెను! నిజమున కీ సృష్టియంతయుఁగూడ నొక మహానాటకమే యని యొక పాశ్చాత్యోద్గ్రంథకర్తయగు షేక్స్పియరు మహాకవి యీతీరునఁ దన "As you like it" అను నాటకమునందుఁ జేర్కొనెను.

"All the world is a stage,
And all men and women merely players;
They have their exits and entrances;
And one man in his time plays many parts etc"

ఆ తీరున నీ ప్రపంచములోని మానవులందఱుఁ దాము కేవల పాత్రాధారుల మని గుర్తెఱుంగుచున్నారా? అట్లెన్నినచో నీప్రపంచములోని తగులాటము లన్నియుఁ ద్రుటిలోఁ జల్లాఱునా! సృష్టి యాఁగి పోవదా? చూడుఁడు! మన ప్రధానమంత్రిపుంగవు లే తీరున మన దేశమునం దంతకంతకుఁ దమోగుణ మావరించుచున్నదో దెలుపుచున్నారు. The more intelligent the people were, the more they lacked the capacity to pull together after taking their decisions in a democratic way and to carry out those decisions". (Speech in the Amrutsar Congress on 7-2-1956.)

బుద్ధికుశలతవలన విజ్ఞాన మబ్బు ననుట యసంగతము. శాస్త్రా
ధ్యయనముచేత వైరాగ్య మబ్బు ననుట శశవిషాణప్రాయము
సీతారాములు, లక్ష్మీవిష్ణువు లైనచో రావణ కుంభకర్ణాదుల
మాత్రము జయ విజయులు కారా! వారికిమాత్ర మీ మాయాయవని
నేల వర్తింపఁజేయవలెను? కొన్ని రామాయణములందు రావణుఁడు సీతన
బూజించుటకే గొంపోయె నని రచింపఁబడినది! కాని వాల్మీ
మహర్షిమాత్ర మట్టి యవకతవకలం బడక శ్రీమద్రామాయణమునంద
రాముని, సీతను నిజ మగు మానవులుగనే యత్యంత మనోహరముగ
జిత్రించి మానవలోకముకు 'రామాదివ ద్వర్తితవ్యం న తు రావణాదివత్'
అనుటకొక మహత్తరాదర్శప్రాయ మగు దంపతులను జూపియున్నాఁడు
ఒకవేళ నాటకమునందువలె శ్రీరాముఁడు నటించియుండినచో స్మశా
వాటికయం దేడ్చినది లలితకుమారి కాని, నిజముగు చంద్రమతి కాదనియు
నా కాటికాపరి హరిశ్చంద్రుఁడు గాఁడు వెంకటరావనియు మనము హ
శ్చంద్రనాటకమునందు గుర్తింపఁగడంగుచుమేని యట్టి యాభాసరసమ
ననుభవించుటవలన మనకే విధముగ నిజ మగు రసనిష్పత్తి కలుగఁగలదు
ఇఁక నా నాటకమును మనము చూచుటేల! ప్రవర్శకులు ప్రదర్శించు
టెందులకు! వాల్మీకి తన రామాయణమే ప్రమాణ మనియు, నదియే
శ్రీరాముఁడు విని యానందించి యథార్థముగ నున్న దని "సర్టిఫికెట్టు"
నిచ్చె ననియు వ్రాసుకొనుటయేకాక మహాకవి యగు బ్రహ్మగారుకూడ
దాని నామోదించిన ట్లీ రీతిని వాకొనియున్నారు.

శ్లో॥ "తత స్తు తా రామవచః ప్రబోధితా, వగాయతాం మార్గవిధాన
సంపదా

సచాపి రామః పరిషద్గత శ్శనై ర్బుభూషయాసక్తమనా
బభూవహ" (1-4-31)

శ్లో॥ "న తే వాగనృతా కావ్యే కాచి దత్ర భవిష్యతి ।
కురు రామకథాం పుణ్యాం శ్లోకబద్ధాం మనోరమాం"(1-2-35)

అదియును గాక శ్రీరామునిగూర్చిన వాల్మీకిప్రశ్నమునం దాతఁడ

నారదుని నడుగుటలోఁ గూడ "అస్మిన్ లోకే" అనియు, "సాంప్రతమ్" అనియు, "చారిత్రేణ చ కో యుక్తః" అనియుఁ దనకు మంచి గుణములు గల మనుష్యునిగూర్చి చెప్పు మనెనేకాని లోకాతీత మగు నొక సుప్రసిద్ధనటకునిగూర్చిగాని, యెవ్వరో దైవగోళమునుండి వచ్చిన వానింగూర్చి యుపదేశింపు మని గాని యడుగ లేదు. అట్టి నటకునిచరిత్రమును మానవుఁ డెటుల తన నడవడికి నొరవడిగాఁ బెట్టుకొనఁగలఁడు? ఎవ్వరెవో కొన్ని యనఁగా, నొకటి, రెండు, మూఁడు విషయములకన్న మిగిలిన వన్నియు మానవుఁడు పూనుకొనినచో ననుష్ఠింపఁజాలని వేవియు రామచరిత్రమునందుఁ గాన్పింపవే! పితృ మాతృభక్తి, దేశభక్తి, గురుదేవతాదులం దాదరము, సత్యము, అహింస, అస్తేయము, బ్రహ్మచర్యము మున్నగు సద్గుణము లలవఱుచుకొనుటకు శ్రీరాముఁ డాదర్శముగ గ్రహింప వీలు కలుగనిచో నిఁక నా రామాయణము మానవుల కెట్లు లుపకరించును? అటులైనచో శ్రీరాముఁడు విష్ణ్వవతార మని బాలకాండలో వాల్మీకి చెప్పనే యందురేని, యది సత్యమే. శ్రీరాముని జన్మగూర్చియేకాదు, పిపీలికాది బ్రహ్మపర్యంతము నీ సృష్టియందుండెడి ప్రతి జీవకోటికిని, మన మొక గృహముకాని, వంతెనగాని నిర్మించుటకే రీతిని సూక్ష్మరూపముగ నొక చిన్న కాగితముపై నొక పటమును గీచికొని యా ప్రకారము దానిని నిర్మింతుమో యా రీతిగనె దైవగోళములందు ముందుగఁ బ్రతివ్యక్తి జన్మయు నిబద్ధమై యుండి యెద్దియో నొక కార్య నిర్వహణమునకై యీశ్వరునిచే నియమింపఁబడి యుండుననుట సర్వశాస్త్ర ప్రసిద్ధము. "Each human being Occupies a certain place in his group". అనఁగాఁ దన సంఘమునందుఁ బ్రతి మానవుఁ డెద్దియేని కార్య నిర్వహణమునకై నిర్దేశింపఁబడి యున్నాఁడని Carrel పండితుఁడు వ్రాయుచున్నాఁడు. అట్టిశక్తి శ్రీరామచంద్రుని యట్టి, వీరాధివీరుఁడును, లోకోత్తర వ్యక్తినిగూర్చిన

స్వర్గనమునందు సూక్ష్మ గోళములందు బ్రహ్మాదిదేవతలును, స్థూ
గోళమునందలి వసిష్ఠాదిమహర్షులును మహత్తరము లగు సాంకేతి
నిర్ణయములం గావించి రని వాల్మీకి మహర్షి కనుఁగొని యా యద్భు
రహస్యమును లోకమునకు వెల్లడించినం దప్పేమి ! అట్టి యనన
సామాన్య దృష్టి వాల్మీక్యాది మహర్షులకే తెలియును. విశ్వామిత్ర
డా విషయమునే "అహం వేద్మి మహాత్మానం రామం సత్య పరాక్రమ
వసిష్ఠోఽపి మహాతేజా యే చేమే తపసి స్థితాః" అని నిరాఘాటము
గుండెపైఁ జఱచుకొనుచు శంఖారావ మొనరించియున్నాఁడు ! అదిర
నేఁడు మన ప్రధానమంత్రిపుంగవులు మాటిమాటికిని నిరసించె
జ్యోతిశ్శాస్త్ర వైభవము. జ్యోతి యనఁగా వెలుఁగని యర్థము కద
సమస్త చేతనాచేతన పదార్థములం దీశ్వర శక్తిస్వరూప మగు చైతన్య
కలదు. దానినే యాధునిక ప్రకృతిశాస్త్రవేత్తలు "ఎలక్ట్రాన్" అ
నిర్వచించుచున్నారు. ఒక అణువులోని "ఎలక్ట్రాన్" యొక్క పరి
యనఁగా "Diameter" ఆ యణువుయొక్క పరిధిలో 1/40,000 వం
సూత్రమే యుండు నని నిర్ణయించుచున్నారు! మన మహర్షులు "నీవా
శూకవత్తన్వీ పీతా భాస్వ త్యణూపమా, తస్యాః శిఖాయా మధ్యే
మాత్మా వ్యవస్థితః" ఇత్యాదిగా నున్న దని యాజీవచైతన్యము నే నాఁడ
వేదములందు నిశ్చయించిరి! కాని మన వేదములందుఁ జెప్పిన యంశము
మన యాధునిక విద్వాంసులకుఁ బ్రమాణము లగునా ? ఏమి చెప
దము ? ఈ సృష్టియందలి ప్రతియణువునందును చిత్ప్రకాశాత్మిక శ
స్వరూపమున్న దని Eivstin అను పాశ్చాత్య ప్రకృతిశాస్త్రవే
తాను గొత్తగా కనిపెట్టితి నని "Theory of Relitivity" అనఁ
పదార్థమునకును శక్తికిని యవినాభావ సంబంధ మనియు, నొక పద
ర్థాణువును శక్తిగా మార్చవచ్చు ననియు నొక శక్తియొక్క చెణుకు
పదార్థముగ మార్చవచ్చు ననియు "Matter and energy a
not different things at all; they are merely manifestatio

of the same thing'' అనియు, Energy = Mass × (Velocity of light)² అని Albert Eviestin చెప్పినంతటనే యయ్యది మనకు వేద వాక్యయినది! వ్యాసాచార్యులీ తీరుగ నేనాఁటనో తన వేదవిమర్శన జ్ఞానముచే నార్జించిన యద్భుతసామర్థ్యము నూఁతగఁ గొని యీసృష్టి యంతయు నీశ్వర చైతన్యముచే వ్యాపింపఁబడియున్న దని యుద్ఘోషించెను :—

శ్లో. "త్వంవాయు రగ్ని రవని ర్వియదంబు మాత్రాః
ప్రాణేంద్రియాణి హృదయం చిదనుగ్రహశ్చ
సర్వం త్వమేవ సగుణో విగుణశ్చ భూమన్ !
నాఽన్య త్త్వద స్త్యపి మనోవచసా నిరుక్తం.(శ్రీమద్భాగవతము)

అని వర్ణించినచో నయ్యది యూహాగానమఁట! Elexis Carrel అను పాశ్చాత్య పండితుఁడు "How do the geues contained in the nucleas of a fertilized ovum determine the characteristics of the individual deriving from the ovum? అనఁగా నొక రేతోబిందువునందుఁ గల పరమాణుస్వరూపకణము లందుండిన జీవశక్తి నుండి, యందువలనఁ బుట్టిన మానవుని యసంఖ్యాత గుణగణములే తీరున నిర్ణయింపఁగల వని దిగ్భ్రమ చెందుచున్నాఁడు! కాని మన మహర్షు లగు వసిష్ఠాదులు దశరథుఁ డశ్వమేధమును బుత్రోత్పత్తికై యొనరించె నని చెప్పినంతనే :—

శ్లో. "పుత్రాశ్చ భవిష్యంతి చత్వారోఽమితవిక్రమాః
వంశప్రతిష్ఠానకరాః సర్వలోకేషు విశ్రుతాః'' (1-11-10).

అని యిఁక నెప్పుడో పుట్టఁబోవునట్టి దశరథ సుతుల, గుణగణములం దార్చి నిర్ణయించి యా ప్రభువు నశ్వమేధ మొనరించుటకుఁ బురికొలిపిరి! పరీక్షితుఁడు జన్మించిన తఱి నాతని జన్మపత్రమును బరిశీలించి కార్తాంతికులాబిడ్డ మహోదారుఁడగు ప్రభువై ధర్మయుతముగ రాజ్య మొనరించి

టుడకు విప్రశాపవశంబునఁ బాముచేఁ గఱువఁబడి చచ్చు నని ధర్మ
దనుని సభయందు నుడివి రని కవివ్యాసుఁ డీ రీతిని లిఖించెను.

శ్లో. "తక్షకా దాత్మనో మృత్యుం ద్విజపుత్రోపసర్జితాత్".
ప్రపత్స్యత ఉపశ్రుత్య ముక్తసంగఃపదం హరేః॥"

(శ్రీమద్భాగవతమ

కావున జీవులజ్యోతిని విమర్శించు శాస్త్ర మబద్ధము కాదు. ప్రతిశా
ము నభ్యసించుటకు నీతినియమములు గలవు. ఏదేనియొక చిన్న లౌ
కార్యమును సాధింపవలె నన్న మానవుఁడు ద్రవ్యమును బుద్ధినిగూ
నుపయోగించి యెందరిసహాయమునో యపేక్షించును. అట్టి
ననంత మగు మనుష్యశక్తినిగూర్చి విమర్శించుట కెట్టి పరికరము లుం
వలెను! ఎంత తపశ్శక్తిని మానవుఁ డార్జించి వినియోగింపవలెను? అ
విధములఁ గష్టించినను గూడ నొక్కొక్కతఱి శాస్త్రము ఫలింపదు.
యేదైన సంఘటనము. "Indeed. syntheses, as well as discoveri
demand exceptional mental power and physical endurance
లోకమునం దుత్పన్న మయ్యెడి పదార్థముల ననుసంధాన మొనరిం
నూతనసృష్టి యొనరించుట కపార మగు మానసికకాయిక సహనశ
యావశ్యక మని యొక పాశ్చాత్య పండితుఁడు హెచ్చరించుచున్నాఁ
పుత్రకామేష్టి యొనరించినచో దశరథునకుఁ బుత్రులు కలిగినట
పాండుమహీపాలుఁ డెఱుంగఁడా? అతఁ డేల చేయఁజాలకుండెను? అ
కాలమునందుఁగూడ వేదమునంతయుఁ బరామర్శించిన వ్యాసాదిమ
ర్షులు చేయించువా రుండిరే! కాఁబట్టి యనేక సూక్ష్మతర విషయ
లను మానవులు గ్రహించి పూర్వాపరసందర్భములు నిర్ణయించుకొ
శాస్త్రము లబద్ధ మనియు, మహర్షు లెద్దియో యూహాగాన మె
రించిరిగాని వారు కేవలద్రష్టలుకారని యనుకొనుట మన యజ్ఞానమ
వెల్లడించుకొనుటయే యగును. అట్టి యుపకతపక హాద మొనరిం

నట్టి యపండితులకు మాన ముత్తమము. నే సీవటికి వసిష్ఠవ్యాసాదులేతీరున సగరభార్య గర్భసంజనిత మగు మాంసపిండమును గాంధారీగర్భసంభూత, మాంసపిండంబును భేదించి వానినుండి శిశువుల నా మహర్షులుత్పాదించిరో వ్రాసియుంటెని. వేనునిమృతకళేబరమునుండి పృథుచక్రవర్తి నుత్పత్తిచేసిన యార్షశక్తి నే మనవలెను? మనవారు నమ్మెదురా? అవి యన్నియుఁ బుక్కిటిపురాణము లందురు. అదియే యొక పాశ్చాత్య విద్వాంసుఁడు సెప్పినచో వేదవాక్యముగఁ బరిగణించి మన శాస్త్రవేత్తలా విద్యకొఱ కితరదేశములకుఁ బోయి యెన్నియో పాటులు పడుదురుకదా! మన వారికీరీతిగఁ బాశ్చాత్యదేశములపైని యప్రతిహత విశ్వాసము జనించుటకును మన యార్షవిజ్ఞానమునందలి విశ్వాసము జనించుటకును గారణ మేమి? మనము ప్రతినిమిషమునను దినెడి పదార్థములు పాశ్చాత్యదేశమునుండి దిగుమతియైనవికావా? మన శిశువులపోషణకై కావలసిన పాలుగూడ నితరఖండములనుండి తెచ్చుకొనవలసిన దుర్గతి మనకు సంప్రాప్తమైనది! "అన్నమయం హి సోమ్యమనః" అని వేద ముద్ఘోషించుచున్నది. కావున మన మనస్సంతయు మనము తినెడి యాహారపదార్థములపై నాధారపడి "తేజోమయీవా"క్కనుటచే మన జీవము నాశ్రయించియుండు శబ్దజాలమంతయుఁ బాశ్చాత్యవాఙ్మయావృతమై కేవల పరదాస్యమునకుఁ బూర్వముకన్న వేమడంగులు నేఁడు దేశము సుఖముగ నున్నది! అట్టితఱి నార్షవిజ్ఞాన మెవ్వరికిఁ గావలెను? అందుచేతనే కలియుగంబున నైదువేల వత్సరములు వచ్చునరికి సర్వవేదములు సమస్తశాస్త్రములు గూడ స్వర్గగతము లగునని నారదమహర్షి భవిష్యత్పురాణమునందుఁ జెప్పెను. జ్యోతిశ్శాస్త్రముమాత్రము వేదాంతముకాదా! అయ్యది నేటి మన విద్వాంసుల కెట్లు కరతలామలక మగును? అయ్యది యోగాభ్యాసాదులచేఁ దమ దివ్యతేజము నుద్దీపింపఁజేసికొనిన సిద్ధులకును యోగులకును మాత్రమే గోచరించును.

శ్లో. "ఉత్క్రామంతం స్థితం వాపి భుంజానం వా గుణాన్వితం
విమూఢా నానుపశ్యంతి పశ్యంతి జ్ఞానచక్షుషః"
యతంతో యోగినశ్చైనం పశ్యంత్యాత్మన్యవస్థితం ।
యతంతోఽప్యకృతాత్మానో నైనం పశ్యంత్యచేతసః'
(శ్రీమద్భగవద్గీత)

అని శ్రీకృష్ణభగవానుఁడు కురుక్షేత్రభూమిని శంఖారావ మొనరిం యున్నాఁడు. ఒకానొక యచేతన పదార్థ మగు లోహాణువునంది చైతన్య స్వరూపమగు "Electron" ను గుర్తించుటకై కోట్లకొల ద్రవ్యమును వెచ్చించి వేలకొలఁది శాస్త్ర నిపుణులు తమ ని యత్నములచే బ్రహ్మాండము లగు యంత్రాగారములను నిర్మించుచు లో మును దగులఁబెట్టుటకు విశ్వప్రయత్న మొనరించుచున్నారు. కా వారొక గడ్డిపోచనుగూడ సృజించుటకు వలయు పరికరములను సృజిం గలుగుచున్నారా? మన మహర్షులకు దేశములను నాశన మొనరించు కొక పుడిసెడు నీళ్లు చాలియుండెను. దండకుని రాజ్యమునంది పండ్రెం డహోరాత్రములు దుమ్ము వర్షించుటకై చేరెడు నీళ్ళ మంత్రించి శుక్రుఁడు శపించెను! పండ్రెండు రోజులలో దండకుని రా మంతయు మట్టితోఁ గప్పఁబడి దండకారణ్యముగఁ బరిణమించెను షట్చక్ర నిరూపణ మను గ్రంథమునందుఁ బూర్ణానంద మునీంద్రుం తీరున యోగియొక్క క్రోధముచేఁ గలుగు లోకసంచలనమును నిర పించి యున్నాఁడు:—

శ్లో॥ "ఇహ స్థానే చిత్తం నిరవధి నిధాయాత్తపవనో ।
యది క్రుద్ధో యోగీ చలయతి సమస్తం త్రిభువనం ।
నచ బ్రహ్మా విష్ణుః నచ హరిహరో నైవ ఖమణిః ।
తదీయం సామర్థ్యం శమయితు మలంనాపి గణపః॥"

కావున నా తీరున శుక్రాదులవలె దేశములను విధ్వంస మొనరించ

కును, విశ్వామిత్రాదులవలెఁ బ్రకృతిని జయించి సృష్టికిఁ బ్రతిసృష్టి చేయుటకును, శుకాదులవలె నిరతిశయబ్రహ్మసాక్షాత్కారము నొందుటకునుగూడ నార్షవిజ్ఞాన శక్తి యీ లోకమునం దక్కాలంబున మహోజ్జ్వలముగ మానవవికాసమునకుఁ దోడుపడెను. వారు కేవల యంత్రపరికరముల సాధించియుండలేదు. ఒకొక్క మహర్షి యొక్కొక్క మహాయంత్రముగఁ దన శరీరమును దయారుచేసికొనెను. మన మొక పాఠమును జదువుకొనవలె ననిన, దీపము సహాయము, లేక సూర్యుని సహాయము కావలెను. కంఠగతముగ గురువునోటనుండి వెలువడిన శబ్దమును సాధించుటకుఁ బొత్తములు, ముద్రణయంత్రములు, దీపములు గావలెనా ? మనవా రెంతవఱకు స్వయంకృషిపై నాధారపడి యుండిరో గమనింపుఁడు. నాల్గువేదములు, చతుష్షష్టికళలు, పురాణములు, ఇతిహాసములు, వివిధ శాస్త్రములు కంఠగతము గావించుకొనిన మహామేధావులు కారా భారతీయులు ? ఒకవేళ మహత్తర యంత్రములను నిర్మించినచో దుర్మార్గుఁ డగు రావణునిచేతిపుష్పకవిమానమువలె దుచ్ఛము లగు భోగపరు లగు ద్రవ్యాధికులచేత నవి చిక్కించుకొని దుర్నయముపాలు గావించి లోకమునకు హాని నొనరింపరా ? నేటి ద్రవ్యాధికులచేతిలోని మారణయంత్రము లెంత లోకమును భీభత్సమొనరించుచున్నవో గమనింపుఁడు! వాలి, రావణ, ఇంద్రజిత్ ప్రముఖులగు రాక్షసులు వేదవిజ్ఞాన రహస్యములం గొన్నిటిని గ్రహించి వాని వలన ననేక మారణయంత్రములను సాధించి లోక విద్వేషమునకుఁ గారకు లై నందుననే యా నాఁటి మహర్షులందఱు నేకమై దశరథ మహారాజుచేఁ బుత్రకామేష్టి సేయించి యీ సృష్టి కంతకును బ్రభు వగు శ్రీమహావిష్ణుని భూలోకమునందు మానవజన్మ మెత్తునటుల నొనరింపఁ గలిగిరి. అట్టి మహత్తర వీరాగ్రేసరునకుఁగూడ, నాతఁడు మనుష్యుఁ డగుటచేఁ దమరు సాధించిన దివ్యాస్త్రముల నుపదేశించి, యా

శ్రీరామచంద్రునిచే లోకప్రమాదమొనరించెడి రావణ, కుంభకర్ణా
ప్రతీపరాక్షస శక్తులను (Lock, stock, barrel) అనఁగా పుత్రమిత్ర
కళత్రాదులతో నిర్మూలింపఁజేసి లోకకళ్యాణము నొసరించిరి. నేఁ
మన విద్యాధికులును, విద్యార్థులునుగూడ నా రీతినొక పరమాణువునంద
నూత్నతర జ్యోతిస్స్వరూపమును దర్శించి దానినుండి యమృతఫ
మును దీసి లోకమును రంజింప సాధింపఁగలరా ! మన మహ
లొసంగిన శాస్త్రముల నభ్యసించుటకు మనకు ముందుగా వా
యందు విశ్వాస ముండవలదా? పైఁగ మన పూర్వు లూహాగాన మొ
రించిరని పరిహసించుటకుఁ గడంగుచున్నారేకాని యొక్క విద్వాంస
డైన వారి మార్గము ననుసరింప యత్నించుచున్నాఁడా ? భారతవ
నందుఁ బేర్కొనఁబడిన ధౌమ్యోపమన్యువులవలె నొక్క గురు శిష
యుగ్మమును మనము మచ్చునకైనఁ గాంచఁగలుగుచున్నామా ? క
నెపోలియన్ చక్రవర్తి తన విద్యార్థి దశయం దుపాధ్యాయునికిఁగూ
దుర్భేద్యమైన యొక రణతంత్రసమస్యను (Military problem) న
వది యెనిమిది గంటలకాలము దానిపైఁ దన బుద్ధిని కేంద్రీకరింపఁజే
ఛేదించె నని "Abbot" పండితుఁడు తన "Life of Nepolean" గ్ర
మునందు లిఖించియున్నాఁడు. నేఁ డట్టి కేంద్రీకరణ శక్తిని భగవంత
డే మాత్రమొ పాశ్చాత్యఖండవాసుల కొసంగి యున్నాఁడు. దాని
గారణము ? మన యవిశ్వాసము. పెద్దలను హేళనము గావించు
భావదాస్యము, నైతికస్ఖాలిత్యము, వీని నన్నిటిఁ మించిన యింద్రి
లోలత ! "It is well known that sexual excesses inpede t
intellectual activity" అని యొక మహావైద్యశాస్త్ర పండితుఁ
వాపోవుచున్నాఁడు ! "While the nervous, the week, and t
unbalanced become more abnormal when their sexual ap
tits are repressed, the strong are rendered still stronger
practising such a asceticism". అనఁగా నరముల పటుత్వము తక

నైనట్టియు మనోదౌర్బల్యము కలిగినట్టియు, నిగ్రహశక్తి చాలనట్టియు మనుష్యులు నిగ్రహమును బాటించినచో వారి కింద్రియ సంయమము, మఱింత నుద్రేకకారణ మగును. కాని పూర్తియగు నిగ్రహము గలమానవుల కంట్యాది యధిక మగు నింద్రియబల మొసంగునని యా పండితుఁడు పేర్కొనెను. అందుచేతనే చాలకాలము గనకు నింద్రియముల నరికట్టి తపము లాచరించిన భోగపరులగు రావణకుంభకర్ణాదులు వరములఁ బడసిన యనంతర మా శక్తు లన్నియుఁ గేవల మింద్రియభోగములకై మఱింతగ దుర్వినియోగ మొనరించుటకు సమకట్టిరి. రావణసంహారానంతరము, మండోదరి, యీ తీరునఁ దన భర్తకళేబరముపైఁ బడి విలపించెను.

శ్లో॥ "ఇంద్రియాణి పురా జిత్వా జితం త్రిభువనం త్వయా।
స్మరద్భిరివ తద్వైర మింద్రియైరేవ నిర్జితః॥ (6-114-18).

ఇక నేటి యింద్రియలోలురగతి యేమి? అందుచే మనము నానాటఁ బరాధీనజీవనమునకుఁ బాత్రిగఁ దా నొనంగుచున్నారము. తుద కొక చిన్నకత్తిరింపైన గట్టవలె నన్న నమెరికానుండి నిపుణులును నింగ్లాండునుండి మేకలును దిగుమతి చేసికొని జీవించుచున్నారము: త్రిరాత్రోపవాస దీక్షచే శ్రీరాముఁడు శతయోజన దీర్ఘంబును దశయోజన విస్తారంబు నగు సముద్రసేతువు నిర్మింపఁగలిగెను! పండితరాయ లనినట్టుల "త్వంచ భో నీలకంఠః" యని మనముగూడ భారతవర్షీయార్య సంతతి వారమనుకొనుటకు సిగ్గగుచుండలేదా ? రామాయణకాలమునందలి శిల్పచాతుర్య మెట్టిదియో యెఱుంగుట కొక గ్రంథము వ్రాయవలసియున్నది. ఒక్క శ్లోకములో వాల్మీకి మహాకవిచే వర్ణింపఁబడిన పుష్పకవిమానమునుగూర్చి పాఠక మహాశయులకు విన్నవించి యింతటితో నీ ప్రస్తావనము గట్టిపెట్టుచున్నాను:—

శ్లో॥ "తపస్సమాధానపరాక్రమార్జితం మనస్సమాధాన విచారచారిణం।
అనేకసంస్థానవిశేషనిర్మితం తత స్తత స్తుల్య విశేషదర్శనం॥

ఇదంతయు నూహాగానమేంట! కానిండు. ఊహ లేనిచో భగవంతుండు గూడ నే కార్యమును సాధింపఁజాలఁ డని మన విద్యాధికులు నేఁటికైనను గ్రహింతురు గాత! సర్వశాస్త్రములకు, నిఖిలకళలకు నూహయు, తృష్ణయు ప్రధానములు గావా? "The world within the Atom" అను పత్రికయందు "Charles H. Weaver" అను నొక పాశ్చాత్య పండిత పుంగవుం డీ తీరున నాయూపక్రృతి శాస్త్రవేత్త లే తీరున నణుస్వరూపము నూహించి, యత్నించి, దర్శించిరో వ్రాయుచున్నాఁడు చూడుఁడు:—

"So, there went Dalton's hard indivisible, different kinds of Atoms. Atoms were different, to be sure; but they all *seemed* to be composed of still smaller particles, and you couldn't tell one of these particles from another. *Here was one of man's boldest ideas*—the building-blocks from which everything in the universe is made are tiny particles! And atleast some of them are particles of Eletricity!" దీనినే శంకరభగవత్పాదులు తమ "సౌందర్యలహరి" యను "పరాశక్తి స్తోత్రములో" "The universe has sprung from the Atom" అను సత్యము నీ తీరున "తనీయాంసం పాంసుం తవచరణపంకేరుహభవం। విరించి స్సంచిన్వ న్విరచయతి లోకా నవికల"మ్మని నిర్ణయించిరి! అయ్యది యూహాగానమో సత్యమో కనుఁగొనుట కా Dalton పండితునివలె మన వా రెవ్వరైన నిటీవల యత్నించిరా! మన కూహాలు లేవు! కర్మశ్రద్ధ పూర్తిగ నడుగంటి కేవల తమోగుణాత్మక మగు నలసత్వ మాశ్రయించినది! మన మింక భారతవర్ష ము నుద్ధరింతుమా? ఇంతటితో జ్యోతిశ్శాస్త్ర ప్రశంస నాఁపుదము. ఒక్కమాట, జ్యోతిశ్శాస్త్రి మన, మన నవనాగరికు లనుకొనెడి "సోది" శాస్త్రము మాత్రము కా దని మనవిచేయుచున్నాను.

శ్రీరామచంద్రుఁడు విష్ణ్వవతార మైన నాతఁ డీలోకమునఁ గేవల మనుష్యునివలెనే వ్యవహరించె నని వాల్మీకి తాను జూచి, యా

ప్రభుని కాతిథ్య మొసంగి, యాతని భార్య యగు సీతామతల్లిని దన యాశ్రమమునందుఁ గొంతకాల మాదరించి, రచించినట్టి యారామ చరిత్రను మనము కాదనుటకు వీలులేదు. రాముఁ డొక మైంద్రజాలికుని వలె వర్తింపలే దనుట నిర్వివాదము. అతఁడు కేవలరావణవధార్థమే యవతరింపలేదు. అట్లవతరించియుండినచో నా రావణవధానంతర మాతఁడు దన వేషమును మార్చుకొని మత్స్య, కూర్మాద్యవతారములవలెఁ దన దేహము నుపసంహరించుకొని యుండును. అటులకాక శ్రీరామ, శ్రీకృష్ణావతారములు భగవంతుఁ డత్యంత శ్రమ కోర్చి సృజించిన మానవోద్ధరణమునకై నిర్దేశింపఁబడినవి. లోకోద్ధరణమునకు ముందుగ దురాత్ముల నణంచుట ముఖ్యముకదా! అందుకొఱకై రావణాదులను సంహరించి యనంతరము చిరకాల మీ లోకమును బాలించెను శ్రీరాముఁడు. ఏలయన, మానవసృష్టి యొనరించుటకునై యీశ్వరుఁడు చాల కాల మాలోచించియుండెను. తొలుత నీ ప్రపంచ మంతయు జలార్ణవముగ నుండిన కాలమున నందు జలచరసృష్టి యొనరించి, వానియందుఁ దాను గూడ నొక మత్స్యమై యా జలచరసృష్టి యందలి కష్టసుఖములను దెలిసికొని క్రమక్రమముగ నందలి యహంకార మమకారము లనెడి మధుకైటభుల నణంచి, జ్ఞానమును వృద్ధిపఱచెను. అదియే మత్స్యావతారము కదా! అటుపిమ్మట జలస్థలసంచార మొనరించెడి కూర్మమై యనంతరము స్థలచర మగు వరాహమై, నరమృగరూప మొంది కాలక్రమమునఁ బ్రతిదేహమునం దుండెడి వివిధతను భావవికారములను దానుగూడ ననుభవించి తుదకు "బ్రహ్మావలోకధిషణం పురుషం విధాయ ముద మాప దేవః,' అని పదునొకం డింద్రియములు గల మానవుని సృజించి యీశ్వరుఁడు కృతార్థుఁ డయ్యెను. అట్టి నిరంతర ప్రయాసముచే నుత్పాదించిన తన యుత్కృష్ట సృష్టి నశింపకుండఁ బదునొకండువేలవత్సరము లా పదునొకం డింద్రియసంకలితుఁ డగు మానవ

సంరక్షణార్థ మా విష్ణుఁ డవతరించి లోకమునందు మానవత్వప్రతిష్ఠను నెలకొల్పెను. "వధాయ దేవ శత్రూణాం నృణాం లోకే మనః కురు"అని ప్రార్థించిన దేవతలకు శ్రీమహావిష్ణు వీ తీరున సమాధాన మొసంగుటకుఁ గారణ మేమి ?

శ్లో॥ "భయం త్యజత భద్రం వో హితార్థం యుధి రావణం।
సపుత్రపౌత్రం సామాత్యం సమిత్రజ్ఞాతిబాంధవం॥
హత్వా క్రూరం దురాత్మానం దేవర్షీణాం భయావహం।
దశవర్ష సహస్రాణి దశవర్షశతాని చ।
వసామి మానుషే లోకే పాలయన్ పృథివీ మిమామ్॥"
(1-15-27,28)

ఇంతేయేకాక విభీషణుని బరిగ్రహింపవలసిన దని సుగ్రీవుఁ డనినతఱి శ్రీరాముఁడు "అంగుళ్యగ్రేణ తాన్ హన్యా మిచ్ఛన్ హరిగణేశ్వర"యని చెప్పి రావణాదులను వధించుటకే తా నవతరింపలే దని నొక్కి వక్కాణించెను. శ్రీరామ శ్రీకృష్ణాద్యవతారములచే భగవంతుఁడుగూడ మానవుఁడై కష్టసుఖములను దానుగూడ ననుభవించి మానవసృష్టి యందలి యుత్కృష్టత నెలకొలిపి భగవంతుఁడుగూడఁ గృతకృత్యుఁడ నైతి నని యానందించెను. మానవుఁడు తన ధర్మమును నిర్వర్తించి నచో నీ సృష్టి యంతయు నెట్టి విషమగతిని జెందక చిరకాలము సుఖముగ సాగి యనంతరము తనకుఁ జేరుకొను నని భగవదాశయము. అటులైనను, నందుఁగూడ రాక్షసులు పుట్టి దుర్మార్గములను గావించుచుండిరి. అందులకై వారికి మృత్యువును బ్రసాదించెను. మృత్యు వనునది లేకున్నచో దుర్మార్గులకు భయ మెటుల కలుగును ? జ్ఞానులకును, యోగులకును, ధర్మమార్గానువర్తులకును మృత్యుభయ ముండదు పాపాత్ములై దారుణకృత్యము లొనరించువారే మృత్యువునుండి నిరంతరము భయభ్రాంతు లగుచుందురు. అట్టివా రెటుల ప్రవర్తించిరో

మనకు శ్రీమద్రామాయణము తెలుపుచున్నది. వారియెడ శ్రీరామచంద్రుం డే రీతిని బ్రవర్తించెనో గూడ మనము గుర్తింపఁగలము. కావున నీ తీరున మానవజన్మ పరమార్థ ముపదేశించుటకై యొకవంక దేవతలును వే ఱొకవంక మహర్షులును వైదిక విద్యావిజ్ఞాననిధి యగు వేదవిహిత కర్మతంత్రములయసాధారణ శక్తిని నిరూపించుచు దశరథునిచేఁ బుత్రకామేష్టి జేయించుటకు సమకట్టిరి. ఆ మహత్తర వేదతంత్రముచే భగవంతుఁడుగూడఁ గ్రిందకు డిగి మానవుఁ డయ్యెను!

—: పు త్ర కా మే ష్టి :—

పుత్రకామేష్టి యననేమి? దాని నాచరించుటకు ఋషులు దశరథు నేల ప్రోత్సహించిరి? దాని నాచరింప జనకాదు లగు జ్ఞానవాసిష్ఠులు లేరా? వా రేల నాక్రతువు నాచరింపకుండిరి? శ్రీరామచంద్రుని యట్టి పుత్రరత్నమును గోరనివా రెవ్వ రుందురు? పోనిండు, చిరకాలము నుండి దశరథుఁ డొకవంకఁ దనకుఁ బుత్రులు లే రని పరితపించుచుండ వసిష్ఠాదు లేల యూరకుండిరి? సుమంత్రుఁ డప్పుడు దశరథునితోఁగూడ నుండెనే! ఋష్యశృంగ వృత్తాంత మింతవఱకు దశరథున కేల యూతఁ డెఱిఁగింపకుండెను? వసిష్ఠుఁడు సర్వ వేదవేదాంగ పారంగతుఁడుకదా!, యాతఁ డెఱుంగని తంత్రములు వేదమునం దున్నవా? ఇఁక ఋష్యశృంగు నేల నా యశ్వమేధముకొఱకును, బుత్రకామేష్టికొఱకును దశరథుఁడు తెచ్చికొనవలసివచ్చెను? ఇట్టి ప్రశ్నము లనేకము లీ పుత్రకామేష్టి సందర్భమునఁ బాఠక మహాశయులకుఁ దట్టకమానవు. వానికి యథాశక్తిగ ముందు వ్యాసమున సమాధానముల నొసంగ యత్నింతును.

శ్రీనాథుని కృతులలో ఋతువులు

శ్రీ చిలుకూరి పాపయ్యశాస్త్రి

(అనువృత్తము)

సీ॥ అభినవోన్మేష జిహ్మంబులైన తొలిచూపు
కౌస్తుభాలోక రేఖలకు సలుఁగ
సాంగభంగంబైన యావులింతకు వేల్పు
లంగుళిస్ఫోటంబు లాచరింప
సౌఖశాయనికులైన సంవర్త భృగ్వాది
మునులు హస్తాంభోజములు మొగుడ్ప
ధృతచేతనంబులై దివ్యాయుధము లైదు
జయ జయ ధ్వనులతో సంస్తుతింప
కలువతేకులువోని పెంజిలువజేని
యరల కుబుసంబు పొరలు మై నంటియుండ
నిదుర మేల్కాంచి కూర్చుండె నుదధిసదను
విష్ణుఁ డఖిలేశ్వరుఁడు శరద్వేళయందు.

శ్రీమహావిష్ణు వాశరద్వేళ నప్పుడే మేల్కొని యుండుటచే రూ
మయిన తొలిచూపు కౌస్తుభమాణిక్య కాంతులతో సలుక వహిం
నది. ఒడలి విరువుతోఁ గూడిన యావులింతకు దేవతలు చిటిక
వేయుచుండిరి. సంవర్తుఁడు భృగువు మొదలయిన మహర్షులు హ
పద్మములు జోడించి సుఖశయనమును పృచ్ఛించుచుండిరి. శంఖ చక్రా
దివ్యాయుధము లాకారములు దాల్చి జయ జయ ధ్వానములతో
స్తుతించుచుండెను. ఇట్టితఱి నా హరి యాదిశేషుని శరీరమునంద
యరలు గల కుబుసపుఁబొరలు శరీరము నంటియుండ క్షీరసాగ
మధ్యమున మేల్కొని కూర్చుండెను. క్షీరసాగరమునుండి మేల్కొ
నప్పటి శ్రీహరి దివ్యత్వమహాత్త్వము లీ పద్యమునఁ గవి చిత్రించి తనకు
శ్రీహరి యెడఁ గల భక్తిభావమును వెల్లడించియున్నాఁడు.

ఈ సీసమునందలి నాల్గుపాదములలో నిరూపించిన విషయముల
సంస్కృత కావ్యములనుండి యుపకరించినవియే. ఒకటి, రెండు పా

ములలోని విషయము విశాఖదత్తుని ముద్రారాక్షసము నందలి శ్లోక మున కనువాదరూపము.

శ్లో॥ ప్రత్యగ్రోన్మేషజిహ్మా క్షణ మనభిముఖీ రత్నదీపప్రభాణా
మాత్మవ్యాపారగుర్వీ జనితజలలవా జృంభితైః సాంగభంగైః
ముద్రా. 3- 31.

దీనిలో మొదటిపాదమునకు సీసములోని మొదటిపాదము సమగ్రానువాదము. రెండవపాదము ననువదించుటలోఁ గొంతమార్పు కావింపఁబడినది. అవులింతకు వేల్పు లంగులిస్ఫోటంబు లాచరించుట మూలములో లేనిది. ఇటులనే మూఁడు నాలుగు పాదములలోని విషయములు కాళిదాస విరచిత రఘువంశములోని యీ క్రింది శ్లోకముల కనువాదరూపములు.

శ్లో॥ హేతిభి శ్చేతనావద్భి రుదీరిత జయస్వనమ్ రఘు. 10-12.

శ్లో॥ భృగ్వాదీ ననుగృహ్ణాంతం సౌఖశాయనికా న్మమీ
రఘు 10-14.

నాల్గవపాదములో మునులు హస్తాంభోజములు మొగుడ్చుటలోఁ గొంత మార్పు గావించినాఁడు. శ్రీనాథుఁడు భీమేశ్వర పురాణమునందు, ఇంద్రాదిదేవతలు నిద్ర మేల్కనిన శ్రీహరిని దర్శించినపుడు గూడ నిట్టి సీసపద్యమునే సంతరించియున్నాఁడు. అచట ముద్రారాక్షసనాటకములోని భావములు వదలి రఘువంశములోని మఱికొన్ని శ్లోకముల భావముల నిముడ్చినాఁడు.

సీ॥ దివ్యాయుధము లైదు ధృతచేతనంబులై
శత్రు సంహారంబు ప్రస్తుతింపఁ
బులుఁగుఱేఁడు కరాబ్జములు రెండు మొగిడించి
భ్రూలతా దేశంబుఁ బోలువు సరయ
...సౌఖశాయనికులైన సనకాది యోగీంద్రు
...లనురాగవీక్షణ మభిలషింప

నూరురంభా స్తంభయుగళంబుపై నుంచి
లక్ష్మి శ్రీపాదపల్లవము లొత్తఁ
బన్నగాధీశ భోగతల్పంబుమీఁదఁ
దత్ఫణారత్నదీప్తి శైతభుకు చూపఁ
బాలమున్నీటిలో నిద్ర మేలుకొన్న
హరికిఁ బొడచూప నేతెంచె హరిహయుండు.

భీమ ౪-౫

మొదటిపాదము మూఁడవపాదము పైనఁ జేర్కొనిన దశమ సర్గలో
౧౭-౧౮ శ్లోకముల కనువాద రూపములు. రెండవపాదమున
మూలము "ఉపస్థితం ప్రాంజలినా వినీతేన గరుత్మతా" అను ౧౩
శ్లోకార్థము. నాల్గవపాదమునకు—

శ్రియః పద్మనిషణ్ణాయాః క్షౌమాంతరితమేఖలే
అంకే నిక్షిప్తచరణ మాస్తీర్ణకరపల్లవే.

అను శ్లోకము మూలము. కాని భావములోఁ గొంత మార్పు గావిం
బడినది. గీతమునందలి యొకటి రెండు పాదముల కీ క్రింది శ్లోక
మూలము.

శ్లో॥ భోగిభోగాసనాసీనం దదృశు స్తం దివౌకసః
తత్ఫణామండలోదర్చిర్మణిద్యోతిత విగ్రహమ్.

రఘు ౧౦-౭

ఏమయినను సంస్కృత వాఙ్మయము నందలి మధురోదాత్త భావము
తరచెత్తి యెంచుకొని, ప్రకరణశుద్ధిగఁ దెలుఁగులోని కవతరిం
జేయుటలో శ్రీనాథునకుఁ గల నేర్పు వేఱొకనికిఁ గానరానిది.
కాశీఖండమునందలి సీసమువీఁది యెత్తుగీతిలో తెలుఁగు నుడికార
తీరును నెంతయుఁ దీయఁగా నదికినది. చిలువతేని కలువతేకులవం
కుబుసపుఁ బొరలు హరి శరీరము నంటుకొనె నని తెలుపుటలో న
స్వాభావిక దృశ్య చమత్కృతి సమకూడినది,

ఈ సీసము తరువాతి వచనములో నాంధ్రదేశీయ శరదృతు సౌభాగ్యము నంతయు రమ్యముగఁ జిత్రించినాఁడు. శరత్తునందలి ప్రకృతి సౌందర్యము తరులతావికాసము నదీనద సౌభాగ్యము సస్య సంపత్సమృద్ధియు నిం దభివర్ణితములు. ఆకాశమునఁ దెల్లని మేఘ ఖండములు—దిక్కు లనుబూరుగుచెట్లు పండఁగా వానినుండి చెదరిన తూలరాశిని బోలియు, ఆకాశ మనుపాము విడిచిన కుబుస మనుభ్రాంతిని గలిగించునవియై, ఐరావతి శరీరమువలె తెల్లనై యిటునటు దిరుగుచు, ఇంద్రధనుస్సుతోఁగూడి గగనము నలంకరించెనఁట! శరత్కాల మేఘ ఖండముల ధావళ్య మిందు వివిధరీతులఁ జిత్రింపఁబడినది.

గగన మను రంగస్థలమునఁ గ్రొమ్మెఱుఁగు నను మెఱుఁగుఁబోఁడి నాట్యము సేయ నారంభించినది. ఆ నాట్యమునకుఁ గాఢమ మేఘములు తెర లయినవి. వలుదవడగండ్లు పుష్పాంజలులై యమరినవి. ఉఱుముల చప్పుళ్లు మద్దెలమ్రోఁత లయినవి. మదించిన వనమయూర మనుపడఁతి మధురమైన తన 'కేక' యను గీతి నాలాపించి, తుదిని పింఛమువిప్పి యాడినది. మేఘములు కుంభద్రోణములుగ వర్షించి వెలిసినవెనుక, అప్పటప్పట నొట్టిపడు నుదకబిందువులవలెను, రాత్రియను శుక్తినుండి వెలువడిన ముత్యములవలెను నొప్పారు నక్షత్రము లాకసమున ముచ్చట గొలుపుచుండెను. దక్షారామము నందలి యప్సరసల వదనారవింద సౌందర్య ప్రవాహ బిందువయిన చంద్రుఁడు మన్మథుని దిగ్విజయపతాకను బోలిన పండువెన్నెలను విచ్చలవిడిగఁ గాయఁదొడఁగెను. ఇవి యన్నియుఁ బ్రకృతిరంగమునఁ గానవచ్చిన శరద్విభ్రమములు.

ఇఁక కలువలు వికసించినవి. లాంగలి (కలిగొట్ల పూల చెట్టు) వెంగలించె. తెల్లు ఉల్లసిల్లె. కాసర కాచె. దోస దోరగిలఁబారె. ఈ పుష్పఫలసంపద శరత్కాలమునందే ప్రభూతయుగఁ గానవచ్చునది. నదకము పండు దిగినది. వర్షానమయమున నందుత్రో నిండిన జల ధా

సమయమునఁ గలఁక దేఱును. కరి మదముఁ గ్రియుట, నందిపోత
పోతరించి ఖణిల్లున అంకె వేయుట తాత్కాలికముగాఁ బశువులలో
గలుగు నుల్లాసము. బురదలో నడుగులు పడుట, ఇసుక దిబ్బల
బయటఁబడుట నీడ చవియగుట యనునివి రవితేజస్సూచకములు. వరిగ
పెరుగుట, గనగన మెనకి మెసఁగుట, పెసర ఉసురుకొనుట దవనిక
పొదలుట, త్రెక్కప్రాసంగు దొండముక్కు నడుట—యనునివి సస్య
సంపదలోఁ గానవచ్చిన నవ వికాసములు. వరిగింజలకొన లెత్తఁబడి
నచో, చేను దొండముక్కు పడిన దని హాలికు లిచట వాకొందురు. భీమ
మండలిలో శరత్కాలమున ముందుగఁ బంటకు వచ్చెడి సస్యము
రసంగి బసంగులు. వీనినేకాఁబోలు శ్రీనాథుఁడు ప్రాసంగులుగా
వ్రాసినాఁడు.

జల విహారముల కనువుపడు సల్పసరస్సులు, మదకల కలహంస
లయు, చక్రవాకములయు మధురాలాపములతో నిండినవియై, కాంతా
కుచద్వయస వాఃపూరవంతంబు లయ్యెనఁట. అనఁగా విహరించు
కాంతాజనంబులకు బొమ్మబంటిసీరు కలవియై విహారయోగ్యములైన
వనుట. ఈ గద్యమునందలి 'తూలరాశి ద్వయసంబులు' 'కాంతాకుచ
ద్వయసవాఃపూరవంతంబులు' అను నీ పదములు రెండును శ్రీనాథుని
సంస్కృత వ్యాకరణాభిజ్ఞతకుఁ దార్కాణములు. కాశీఖండమును
రచించునాఁటికి శ్రీనాథుని వయసును కవితయుఁగూడ పరిణతములైనవి
అయినను పట్టయిన ఘట్టములలోఁ గవిత కాంతాకుచద్వయ సంప
ర్కము లేనిదే సాగలేదు. తద్విషయవర్ణనము వచ్చునరికి రచన
మఱింత ప్రౌఢమై కొనలుసాగును. ఇరువదిన్నెమిది గద్య పంక్తులు గల యీ
శరదృతు వర్ణనఘట్ట మంతయు సమప్రాసభరితమైన తెలుఁగు సంస్కృత
ముల నుడికారపు సొంపులతో జాలువాఱి తుదిని "మదకల కలహంస
సారసకలాలాప కోలాహల వ్యాజృంభితకకుబంతంబులైన విహారవేశ

తంబులు కాంతాకుచద్వయసవాఃపూరవంతంబు లయ్యె" నను తీయని రచనతో మధురాతిమనుర మైనది.

అయ్యవసరంబున:—

గీ॥ కార్త్తికీక వేళ భీమశంకరుని నగర
వింధ్య సంస్తంభయిత చూచె విమలబుద్ధి
దొయ్యలియుఁ దాను జిచ్చుఁబతోరణంబు
కలుష సంహతిసంహార కారణంబు.

కాశీ. 3-౨౮.

ఇది శరద్వేళల దేవళములలో జరుగు నుత్సవము. దీనిని జ్వాలాతోరణము అని యందురు. ఇట్టిది దక్షారామమున విలక్షణముగా జరుగును. కార్త్తిక శుద్ధ పూర్ణిమనాఁటిరాత్రి, బలమైన గడ్డివెంటి చుట్టి రెండు స్తంభలములకుఁ గట్టి నడుమ గడ్డి వ్రేలఁగట్టి, వాని నంటింతురు. జ్వాలలతో నిండియున్నపుడు శివకేశవుల యుత్సవ విగ్రహములను బల్లకిమీఁదఁ గొనితెచ్చి, యీవలినుండి యావలికిఁ దూఱునట్లు చేయుదురు. దేవునివెంట జ్వాలాతోరణమున దూఱినవారికిఁ గలుషము లన్నియు బాయునని తద్జ్ఞుల నమ్మిక. ఇట్టి జ్వాలాతోరణమును శ్రీనాథుఁడు, వింధ్యసంస్తంభయిత యగు నగస్త్యుని లోపాముద్రతోఁ గూడఁ బ్రవేశింపఁజేసినాఁడు భీమేశ్వరస్వామి యంతఃపురాంగణమున. ఇది కలుష సంహతిసంహార కారణ మనుట భీమఖండములో సైత మిట్లు వాకొనినాఁడు.

గీ॥ కార్త్తికీక వేళ భీమశంకరుని నగరఁ
దూఱు నెవ్వాఁడు చిచ్చుఁబరతోరణంబు
అతఁడు దూఱఁడు ప్రాణనిర్యాణవేళ
ఘోర యమ పట్టణ ద్వారతోరణంబు

భీమ. 3-౨౯.

శివరాత్రిమాహాత్మ్యము — హేమంతశిశిరములు

శివరాత్రి శిశిరర్తువులో వచ్చెడిపుణ్యదివసము. కావున నీకావ్యమున శిశిరర్తువునే ప్రధానముగ వర్ణింపవలసియుండినను, తత్పూర్వమున హేమంత విలాసమును మధురముగ నిందుఁ జిత్రించినాఁడు. ఇచట ప్రకృతి వర్ణనము సహజసుందరమై నెసలారినది.

శివరాత్రి ప్రబంధమునకుఁ గథానాయకుఁడు సుకుమారుఁడు. అతఁడెనుబదియేండ్ల వార్ధకమునఁగూడఁ గలు ద్రావుచు, మాంసమాహరించుచు వావివరుసలు విడనాడి, తనకు జన్మించిన చండాల కన్యలతో రమించుచుండెను. అట్టియెడ మదనబలశ్రీమంత మగు హేమంతము భువన మంతయు నలముకొని వచ్చెనఁట.

క॥ హేమంతము శరదాగమ
సామంతము తుహినకరవిసంజ్ఞితశబరీ
సీమంతము మదనబల
శ్రీమంతము డాసె భువన సీమాంతంబై.

శివరా. ౪. ౧౭.

అట్టి హేమంతసమాగమమున—

మ॥ బలుసుల్పండెను దొండముక్కువడిమెం బ్రాసంగుఁజే లొప్పెఁ గమ్మా
కల పూఁబాళలతావిఁ గ్రోలి పొరలెం గౌబేరదిగ్వాయువుల్
ఫలిసీవల్లి మతల్లి వల్లరులపైఁ బైపై నలివ్రాతముల్
పొలసె న్మంచులు రాలె రాత్రికరిణీపూత్కారవార్బిందువుల్.

బలుసుతుప్పలు పండినవి. పచ్చనిపండ్లతో నిండిన బలుసులు చూడ ముచ్చటగొలుపుచుండును. ప్రాసంగుచేలు దొండముక్కువడినచో సువర్ణచ్ఛాయతో నెసలారును. ఈ దృశ్యములు సహజరమ్యములు. ఉత్తర దిక్కునుండి వీచుకొండగాలులు పోఁకపొత్తులలోని కమ్మతావిని గ్రోలి చెరలాడెను. ప్రేంకణపుఁదీవల పూలగుత్తులపైఁ దుమ్మెదగుంపులు మూఁగినవి. రాత్రియనెడు నాడుఏనుఁగు పూత్కారముసేయు జలబిందు

పులవలె నేలపై వ్రాలినవి. రాత్రివేళ వ్రాలినమంచుబిందువులపైఁ దరణి కిరణములు పడినచో వింతహొయలు పొడచూపును. ఈతీరుగ నీపద్యమునఁ బ్రకృతిపరిణతి మధురముగ నిరూపింపఁబడినది. హేమంతసస్యసంపదయు నిట్టులే చిత్రింపఁబడినది.

చ॥ కలమవనాళికాకణిశకంటక కోటులచేతఁ జూడ్కి కిం
పలవతిచె స్థరిత్రి తుహినాగమవేళఁ దటాకసారణీ
సలిలము వాఱి పండినయజాంగలసీమము లెన్ని యన్నిటం
దలమగుశీతుపేర్మి గరు దాల్చినభావము ప్రస్ఫుటంబుగన్.

చెఱువులనుండి జాలువాఱిన కాలువల యాధారమున వరి పండెడి చేలలో ధాన్యపువెన్నులమీఁదఁ జిఱిచిన నూగుచే భూమి, హేమంత వేళ మిక్కుటమగు చలిచే రోమాంచము దాల్చెనో యనునట్లు చూడ ముచ్చటగొల్పినది. పండిన ధాన్యపువెన్నులకు నూగుపట్టుట సహజము. దానినే శ్రీనాథుఁడు చలిచే ధరిత్రీవనితశరీరము గరు పొడిచినట్టు లుండె నని చిత్రించుట చిత్రము.

ఇటులనే మఱికొన్ని సహజవిషయములను మధురదృశ్యములుగఁ గన్పఱచినాఁడు. ఇవి యన్నియుఁ జలిని బురస్కరించుకొని చేసిన కల్పనలు.

క॥ కలవింకకలకలాకుల
వలభీగర్భములు సౌధవాటములు పురం
బులయందుఁ దుహినవేళలఁ
జలి గులగుల కూయునట్టిచందం బొందెన్.

పట్టణమునందలి సౌధవాటికలను ఇంటికప్పులను నంటుకొని యున్న యూరఁబిచ్చుకలు హేమంతపుఁజలి తట్టుకొనలేక కూఁతలు కూయుచుండెను. ఆకూఁతలు చలియే యట్లు గులగుల కూయుచున్నట్లుండెనని చిత్రించినాఁడు. ఇటులనే—

క॥ పెనుచలి గడగడ వణఁకుచు
వనదేవత దంతవీణ వాయించెనొకో
యన మోక్రేంకణంబుల
ననగుత్తులమొఱసె నలిగణము విపినములన్.

అడవులలోఁ క్రేంకణఘూఁడీఁగ లావేళఁ బూచినవి. పూచిన పూలగుత్తులపైఁ దుమ్మెదలు మూఁగి రొదచేయుచున్నవి. ఆ రొదలు వనదేవతయే చలిచే గడగడ వణఁకుచు, దంతము లొండొంటితోఁ దాకుచు దంతవీణ వాయించుచుండెనా? యను నట్లుండెనఁట. హేమంతమునఁ జలి మిక్కుటమైనపుడు గడగడ వణఁకుట దంతములు తాఁకుటయు నహజములు. దాని నిచట తుమ్మెద రొదలమూలముగ వనదేవతకుఁ గలిగించుటలో శ్రీనాథుని కల్పనా చమత్కృతి వెల్లివిరిసినది.

ఇట్టిచలివేళలోఁ గొందఱు ధన్యులు సుఖముగ నిద్రింపఁగల్గెరనుటనుగూడ నందముగనే వివరించినాఁడు.

శా॥ బింబోష్ఠీకుచకుంభభారము లురఃపీఠంబున న్హాత్తి మో
దంబార న్మృదుకేళిశయ్యల శుభాంతర్గర్భగేహంబులన్
దాంబూలీదళభోగపూరితముఖు ల్ధన్యాత్ముకు ల్శీతకా
లం బెంతేనియు నిద్రవోదురు నిశల్ సంభోగలీలావధుల్.

సంస్కృతకవి యొకఁడు చలిబాధ తీరుట కొకయుపాయము నిట్లు వాకొనినాఁడు.

శ్లో॥ కార్పాసకృతకూర్పాసశతైరపి న శామ్యతి
శీతం శాతోదరీపీనవక్షోజాలింగనం వినా.

ప్రత్తితోఁ దయారయిన బొంతలు గాని, ఉన్నితోఁ దయారయిన కంబళ్లుగాని వంద కప్పుకొనినను, చలియనునది కృశోదరీపీనవక్షోజములను గౌఁగిలించుకొనినఁ గాని తగ్గ దనినాఁడు. అట్టిభాగ్యము పుష్కలముగా వారికే హేమంతరాత్రులలో సుఖనిద్ర లభించు నని శ్రీనాథుఁడు, మ

కొంత సామగ్రి కావలయు నని హెచ్చరించినాఁడు. సుఖకరమైన లోపలియింటిగదిలో మెత్తనయినప్రక్క, ఉరఃపీఠంబుల హత్తించుట కనువైన బింబోష్ఠుల కుచకుంభములు, ముఖాలంకారయోగ్యమయిన తాంబూలీదళము లాస్వాదించుటకు ననువుపడినపుడు సంభోగలీల లభించిన ధన్యులు హేమంతరాత్రులం దెంతేని నిద్రపోఁ గలిగెదరఁట.

మఱియు హేమంతవేళ చలి హెచ్చుగ నుండుట తెలుఁగు పరిపాటిలో నీతీరునఁ దెలిపినాఁడు.

గీ॥ చలి ప్రవేశించు నాగులచవితినాఁడు
మెఱయు వేసవి రథసప్తమీదినమున
నచ్చశీతు ప్రవేశించుఁ బెచ్చుపెరిగి
మార్గశిరపౌషమాసాల నడుమ.

కార్తిక శుద్ధ చతుర్థి సంస్కృతపరిపాటిని నాగచతుర్థి. తెలుఁగు పరిపాటిని నాగులచవితి. శ్రీనాథునినాఁటఁ గూడ నిది నాగులచవితియే. ఈనాఁడీనాఁటివారు నాగులకుఁ బ్రీతిగఁ బుట్టలోఁ బాలుపోయుట, చలిమిడి, చిమ్మిలి, పండ్లు నాగస్వామికి నైవేద్యము చెల్లించుట, శక్తి గలవా రుపవసించుట మున్నగు పుణ్యకృత్యము లొనర్చుచుందురు. ఆంధ్రులలో నన్నిజాతులయాఁడువారు పాటించెడి పుణ్యదివస మిది. ఆనాఁటికి నాఁడును నేఁడును గూడ చలి ప్రవేశించును. మాఘశుద్ధ సప్తమి రథసప్తమి. ఆనాఁటికిఁ జలి మరలును. వేసవికూడఁ గొంత పొడచూపును. ఇదియునుఁ దెలుఁగువారి కొక పర్వదినమే. ఈ రెండు పర్వములకు నడుమనే మార్గశిర పౌషమాసములు. ఈ మధ్యకాలమున నచ్చమైన చలి పెచ్చుపెరిగియుండును. ఈ మాసముల నడుమనే సూర్యుఁడు కోదండరాశిఁ (ధనుస్సులోఁ) బ్రవేశించును. సూర్యుఁడు మకరరాశిలోఁ బ్రవేశించుసమయమును మకరసంక్రాంతి యందురు. ఆప్రవేశమునకు వెనుకటిదివసములు నెల ధనుర్మాసదివసములు. ఈమాస

మునవ్రతపూజోత్సవాదులు విష్ణునకు విశేషప్రీతికరములు. సూర్యుం డిట్టికోదండరాశికిఁ జేరునప్పుడు,ముదపుటేనుఁగున కున్నంతబలము గలిగిన మానిసియైనను చలికిఁ దట్టుకొనలేక శరీరమును కోదండమువలె వంచక తప్పదనుటను భావగర్భితముగఁ జిత్రించినాఁడు.

గీ॥ ఇనుఁడు కోదండరాశిమీఁ దెక్కు వేళ
నిక్కుకోదండవల్లి యెక్కుడు మరుండు
సమద వేదండ సమమహాసత్త్వుఁడయ్యు
జనుఁడు కోదండమునుబోలెఁ దనువు వంచు.

మకరసంక్రాంతి సాధారణముగఁ బౌషమాసమధ్యమునం దుండును. ఆ వేళకుఁ దెలుఁగునాఁటి పల్లెలలోఁ గానవచ్చు చలివినోదములను కడు హృద్యముగ నెదుటఁ బెట్టినాఁడు.

గీ॥ ఇండ్లమొకలను నీరెండ నీడికలను
ననఁగఁ దమ్ముఁడు నన్నయు నాటలాడు;
సత్త్రయును గోడలును గుమ్ములాడుఁ గుమ్ము
గాచుచోటికి మకరసంక్రాంతి వేళ.

ఇండ్లముందర నీరెండలు రేగినఁ, జిన్నపిల్లలైన యన్నదమ్ములు ఈడ్చుట కుపయోగించు కంపతోఁపుగు మున్నగువానిని దీసికొని యాటలాడు కొందురు. మంటయాఁకి వేఁడి నెగడిమ్ము కుమ్ముగలచోటికిఁ జేరుటకై యత్త్రకోడండ్రు కుమ్ములాడుచుందురు. ఈ రెండలో నన్నదమ్ములాట లాడుట, కుమ్ము దగ్గఱ నత్త్రకోడండ్రు కుమ్ములాడుట యను నీసహజ గ్రామ్యదృశ్యములను మన యెదుటఁ బెట్టిన శ్రీనాథుని నిశితశిల్పకళా దృష్టి కొనియాడనేరని సహృదయుఁ డుండఁబోఁ డని నాయూహ. గ్రహాగణేశుఁ డగుసూర్యుఁడు కోదండరాశి వదలి మకరరాశిలోఁ బ్రవేశించునప్పటికి మాఘవేళ వచ్చును. మాఘమాసవాసరములు భారతీయులకుఁ బుణ్యదివసములు. ఆ దివసములలోఁ గలుషముల

వావఁ గోరువారు పుణ్యతీర్థములఁ గ్రుంకులు వెట్టుదురు. అట్టి మాఘవేళ శ్రీనాథుఁడు మహర్షులను, కాశిలో చక్రపుష్కరిణియందును, పీఠికాపురమున కుక్కుటేశ్వరకుండమునందును (దీనిని పాదగయ యందురు) దక్షారామమున సప్తగోదావరమునందును, రాజమహేంద్రనగరమున మార్కండేయస్వామిసన్నిధిని గౌతమీనదియందును, తీర్థమాడఁ జేసినాఁడు. ఆ సమయంబున:—

మ॥ పటిమోయెం దుహినంబు; పండె వరి; యిప్పల్పూసె శైలంబులన్
గటిగట్టె న్వలరాజు తేటిమొఱకం గాండప్రకాండంబులం
జెలపించెం గ్రహరాజు మాఠరకునిం జక్రాద్రిద్రికూటంబునం
దటేఁ గౌబేరదిగంతరక్షపథయాత్రాజైత్రతుత్తుంభముల్.

శివరా. ౪-౨౯.

మాఘమాసవేళలో మంచుమాయుట, వరి పండుట, కొండలమీఁది యిప్పచెట్లు పూయుట, యనునివి సహజవిషయములు. మన్మథుఁడు తన బాణసమూహమునందు తుమ్మెద రెక్కలతో గటికట్టినాఁడు. సూర్యుఁడుత్తరదిక్కుజైత్రయాత్రకు మాఠరకుఁడను పార్శ్వచరునిచే భేరి వాయింపఁ జేసినాఁడు. రాత్రివేళలందు నిండువెన్నెలలో నులివేఁడి పొడచూపినదఁట. ఇది పరికించినఁగాని గోచరము గానిది. వరిచేలు కాపుకాచు గోపికలు, దంచి చెరిగి శుభ్రముచేసిన ప్రాసంగుఁబ్రాలు కర్ణాటదేశతాటంకినీదంతకాంతులఁ బోలియుండెనఁట. శ్రీనాథునినాఁడు వరిధాన్యము వరిబియ్యము వరియన్నము లభించుట యరుదు; కావునఁ దనరచన లన్నిటియందును వరిధాన్యమునుగూర్చిన వర్ణన మధికము. మంచు తొలఁగిపోవుటచే స్వచ్ఛమైన బహుళపక్షరాత్రులందు, కలువలు వికసించిన కొలఁకులలో నక్షత్రములు ప్రతిఫలించి, హంసల చంచువులచే ఖండితములై పైకిఁ దేలిన మృణాలఖండము లనిపించుచుండెను. ఈ కల్పనలో శిశిరకాలమునాఁటి నక్షత్రదీప్తి, నీటిస్వచ్ఛతయుఁ బ్రతిబింబించినవి.

మాఘమాసవాసరములలో వచ్చెడి పుణ్యదివసము మా
కృష్ణ చతుర్దశి మహాశివరాత్రి. ఇది యాచండాలాదిమనుష్యులకు భు
ముక్తులు ప్రసాదింపఁజాలినది. మహేశ్వర భక్తులకు మహో
నమయము. ఆ శివరాత్రివ్రత మెట్లు నెఱపవలయునో ప్రథమా
మునఁ బరమేశ్వరుఁడు వసుమతీబ్రహ్మలకుఁ దెలిపినట్టు లొకగద్యమ
వర్ణించి, యట్టి యుత్సవము వఱిశ్వథ పురమునందలి పౌర
శివగంగానదీతీరమునందలి నాగేశ్వరాలయమున జరిపినట్టులు వర్ణి
నాఁడు. ఈ వర్ణనమున శ్రీనాథునినాఁడు జరిపెడి శివరాత్రివ్రతపరిపా
ఆనాఁటి సాంఘికాచారములు వ్యక్తము లగుచున్నవి. ఆక్రమ మిట్లున్న

సీ॥ శివగంగఁ బుణ్యాభిషేకంబు దీర్చిరి
దగ నొనర్చిరి మూఁడుతర్పణములు
ధరియించి రంబుశిక్తధౌతవస్త్రంబుల
నాచరించిరి బ్రహ్మయజ్ఞతంత్ర
మర్ఘ్యాంజలిక్షేపణానంతరమ్మునం
దొనరించి రంశుమంతున కుపాస్తి
గృహదేవతార్చనక్రియ లాచరించిరి
యభ్యాగతుల కర్హణలు నడిపి
రవనిసురు లెల్ల నాగేశ్వరాలయమున
కేఁగుదెంచిరి ప్రణమిల్లి రీశ్వరునకు...

శివరా. ౪-3

ఈ పద్యమునందు పదునేనవశతాబ్దినాఁటి బ్రాహ్మణగృహస్థుల ని
నైమిత్తికాచారపరణి వ్యక్తమగుచున్నది. శివరాత్రినాఁడు నాగే
రాలయమునకు రానెంచిన భూసురులు శివగంగానదిలో నఘమర్ష
మంత్రములు పఠించుచు స్నానమాచరించి, స్నానాంగముగ దేవ
పితృతర్పణములు చేసిరి. స్నానాంతరము ధౌతవస్త్రములుగట్టి, బ్రహ

యజ్ఞ మాచరించి, అర్ఘ్యప్రదానముతరువాత సూర్యోపాస్తి నెఱపిరి. ఆవెనుక గృహములలోఁ జేయు విశ్వదేవతార్చన గావించి, యతిథిపూజలు నడిపిరి. ఆవెనుక నాగేశ్వరాలయమునకు వచ్చి పరమేశ్వరునకుఁ బ్రణమిల్లిరి. గృహస్థులగు భూసురులకు పంచమహాయజ్ఞములు నిత్యములు. శివరాత్రి వ్రతాచరణము నైమిత్తికము. నిత్యములను ముందుగఁ దీర్చియే నైమిత్తికముల నాచరింపవలయును. కావుననే వణిక్ప్రథపౌరులు నిత్యక్రియలను దీర్చి, తరువాత శివరాత్రివ్రతాచరణమునకు నాగేశ్వరాలయమున కేతెంచిరి. శ్రీనాథునినాఁట నిత్యనైమిత్తికక్రియ లాచరించెడి భూసురులపరిపాటి యిందు సువ్యక్తమయినది.

ఇఁక నానాఁటిమహోత్సవమునఁ బాల్గొనినపౌరులు నాగేశ్వరాలయమునఁ జేసిన సంస్కారములు, వరిసరణి యీ క్రిందివిధముగఁ గొనసాగినవి.

గీ॥ ఆదరంబున సమ్మార్జనానులేప
ధూపపటువాసనలు తైలదీపములును
సంఘటించిరి వివిధసంస్కారవిధుల
బ్రాహ్మణులు నర్హులైనట్టి పౌరజనులు.

సీ॥ కాంస్యతోరణ మాలికలు సంఘటించిరి
ప్రాసాదగోపురాభ్యంతరముల
గంభాతరుస్తంభసంభారములు నము
త్పాటించి రాగిఁ బ్రతిద్వారమునను
బూజోపకరణపాత్రీజాత మఖిలంబు
సంస్కరించిరి భస్మసలిలశుద్ధిఁ
గరమొప్ప వృషభపుంగవకేతనంబులు
నిలువంగఁ బెట్టిరి వలభులందుఁ
గమలనీలోత్పలంబులు గర్ణికార
మాలతీకుందములు హేమమరువకములు

మల్లి కాకింశుకము లపామార్గవకుళ
పాటలంబులు గూర్చి రపారములుగ.

ఈ పద్యమునం దానాఁడు దేవళములకుఁ జేయుమార్జనాది సంస్కా
ములు, తోరణరంభాస్తంభాద్యలంకరణములు, ఈశ్వరపూజోపయో
పుష్పపత్త్రాదిక మిందు వివరింపఁబడినవి.

ఇఁక నీమహోత్సవము నలనోకగాఁజూచిన సుకుమారునకు
భావకులకుఁగూడ వింతగొలుపునది, భావించిన సద్భావము నొదవించు
నదియు నాగేశ్వరలింగమును మెండుకొనియున్న పుండరీకములపూజ
తచ్చిత్రిణ విరాజిల్లుగ నున్నది.

"మదోన్మత్తుఁడైన సుకుమారుఁడు. . గర్భగోళంబునకుఁ గ
దుర నిలిచి, . . అలవోకయుంబోలె, నిర్మలస్ఫటికమండలాధ్యాసీనుం
డును, నమృతమయజ్యోతిర్లింగమూర్తియు, ముక్తాఫలధవళకాంతియు
దిభువనవందితచరణుండును నగు నాగేశ్వరుని దర్శించి, యమ్మహా
దేవు మౌళికపాలమాలికామండనఖండేందుశకలంబులకు గగన గంగా
ప్రవాహడిండీరఖండంబులకు ఉష్ణీషఫణిఫణాఫలకంబులకుఁ జెలికారంబు
సేయఁజాలి, పాంచజన్యసహోదరంబులన నంగజాట్టహాసచ్ఛేదంబు లన
మెండుకొనియున్న పుండరీకంబులపూజం గనుంగొనియె."

పుండరీకంబుల నెన్నిరీతులఁ బోల్పనగునో యిందు సందర్భింప
బడినది. ఉపమానవిషయములు చాలవఱ కీశ్వరసంబంధులగుటచే
భక్తిభావోద్బోధకములు.

శివరాత్రినాఁటిరాత్రి జాగరణఫలము సిద్ధించుటకై ని
లేకుండుటకుఁ బాటించుపవిత్రకర్మములు వినోదవిషయములుకూ
నానాఁటి మనుజులు పాటించెడి పరిపాటుల కొక నిదర్శనము.

"ఆ శివరాత్రిపుణ్యకాలంబునఁ బురాణంబులు వినిపించువా
రును, నితిహాసంబులు చదువువారును, బంచాక్షరీపంచబ్రహ్మాది మంత్ర

బులు జపించువారును నీలకంఠస్తోత్రంబులు పఠించువారును, ప్రాణా యామంబు లను సంధించువారును బ్రత్యాహారంబులు నడుపువారును బ్రదక్షిణంబులు సేయువారును, భస్మోద్ధూళనం బొనర్చువారును, (ఇంతవఱకుఁ జెప్పఁబడిన వన్నియుఁ బరమేశ్వరానుసంధానరూపము లయిన కృత్యములు) దురోదరంబుల వినోదించువారును, నష్టావధానం బులఁ గ్రీడించువారును, వీణ లాస్ఫాలించువారును గావ్యగోష్ఠి సలుపు వారును, బరిహాసంబు లాదరించువారును, బిందుమతి నభ్యసించు వారును, నాడువారును బాడువారును, మేషకుక్కుటశరాటులావుక కపింజలయుద్ధంబులు వీక్షించువారును, గుబ్జవామనబర్బరరజకమూక జనంబుల వికారంబు లవలోకించువారునై జాగరంబు సలుపుచుండిరి"

పుణ్యకార్యాచరణముసఁగాని, వినోదప్రదర్శనముతోఁగాని శివరాత్రినాఁటి జాగరణము విశేషఫలదాయక మని యానాఁటివారి యూహ. ఇట్టులు శ్రీనాథునినాఁటి పరిపాటు లెన్నియో మనకు నాతని కావ్యములందలి ఋతువర్ణనరీతి యెఱుకచేసినది.

అయుతనియుతోపాఖ్యానము

శ్రీ చతుర్వేదుల సత్యనారాయణ, ఎమ్. ఏ.

అయుతనియుతోపాఖ్యానమున గృహస్థాశ్రమమహత్త్వము నిరూపింపఁబడెను. మోక్ష మధిగమించుటకు సన్న్యాసమునకంటె సంసారమే నిశ్చితోపాయ మని నిర్ణయింపఁబడెను. ముందుగా "సంసార-సన్న్యాసములఁ" గొంత పరికింతము.

సుఖాభిలాష మానవునకు సహజగుణము. భంగురము, శాశ్వతము, అని సుఖము రెండు విధములు. కొంతకాల మనుభవించిన పిమ్మట నశించునది భంగుర సుఖము. ఎంత యనుభవించినను దఱుఁగనిది శాశ్వతసుఖము, మోక్షసుఖ మన్న నదియే. దీనికంటె నధిక మైన సుఖము మఱియొకటి లేదు. అల్పసుఖము ననుభవించిన మానవుఁ డంతకంటె నధిక మైన సుఖ మనుభవించుటకై ప్రయత్నించును. సాంసారికానందము లన్నియు క్షణికము లగుటచే వానియందుఁ దనివిసనక శాశ్వత మైన మోక్షానందమునకై మానవుఁడు ప్రయత్నించుచుండును. అందువలన మోక్షము పరమపురుషార్థము, ప్రధానగమ్యస్థానము నయ్యెను. తక్కుంగల ధర్మార్థకామములు దాని కుపాయభూతములు. అం దర్థకామములు ధర్మమున కుపాయములు. అర్థకామములను ధర్మపరముగా సాధింపవలెను. అట్లు నిరంతరము ధర్మనిష్ఠుఁడై నిష్కామకర్మ నాచరించుచు మానవుఁడు క్రమముగా సత్త్వశుద్ధిని బడసి జ్ఞానసంపన్నుఁడై మోక్షము సాధింపఁగల్గును. తీవ్రసంవేదన మున్నచో ధర్మార్థకామములతోఁ బని లేక సత్వరముగా మోక్షము పొందవచ్చును. అట్టి [illegible] వేదన మందఱికి దుర్లభము. సంసారి ధర్మార్థకామములద్వారా క్రమముగా సత్త్వశుద్ధిని బడసి జ్ఞానియై మోక్షము నధిగమించును. తీవ్రసంవేదనము గలవాఁడు సంసారమును, అందు విహిత మైన ధర్మమును సన్న్యసించి సత్వరముగా మోక్షము గాంచును.

మోక్షగమ్యస్థానమునుగూర్చి సంసారిగతి నేలపై నడకవంటిది. నేలపై నెన్ని వాసి [illegible] యంటే సంసా[illegible]

నున్న వానికిని బతనభయము లేదు. ఒక వేళఁ బతితుఁ డైనను వెంటనే లేచుట కవకాశము గలదు. ఇఁక సన్న్యాసిగతి విమానగతివంటిది. వీనికిఁ బతనభయ మెక్కువ. ఎట్టి ప్రమాదము గల్గినను పతితుఁ డగును. పతితుఁ డైనచో నామరూపము లుండవు. సంసారి పతితుఁ డైనచోఁ బ్రాయశ్చిత్తాదులవలన బునరుద్ధితుఁడు కావచ్చును. సన్న్యాసి కట్టి ప్రాయశ్చిత్తాదులు లేవు. వాని దధోగతియే; క్రమముగా, నిశ్చయముగా, సంసారి మోక్షపదవీపథికుఁ డై గమ్యస్థానము నందఁగలఁడు. సన్న్యాసి యందినచో సత్వరముగా నందఁగలఁడు, లేనిచో నధఃపతితుఁ డగును. ఈ విధముగా సంసారసన్న్యాసములు రెండును మోక్షమున కుపాయభూతములే. మొదటిది క్రమసాధనము, కాని ప్రమాదరహితము. రెండవది సత్వరసాధన మైనను ప్రమాదభూయిష్ఠము, "Slow and sure is the best way to win the goal" అని చెప్పినట్లు సన్న్యాసముకంటె సంసారమే ప్రధానసాధన మని యీ యుపాఖ్యానమున నిరూపింపఁబడెను.

(2) ఈ యుపాఖ్యానమునకు సూచికగా "నెవ్వారు గృహస్థధర్మపరివర్తులు వారలసాముక్తి ముక్తియుఁ" అనియుఁ దన్మధ్యమున 'దుస్సాధంబునుమీ, స్మరజ్వలనజ్వాలికసోఁకనీక నిలుపఁ జ్ఞానామృతస్యందముఁ" అనియు వర్ణించి కవి యన్వయవ్యతిరేకములచే గృహస్థాశ్రమము ముక్తిసాధన మని నిరూపించెను. క్రమసాధన మేగాక ప్రతిబంధనివృత్తిద్వారమున గృహస్థాశ్రమము ముక్తిసాధనముగాఁ గూడ వర్ణింపఁబడెను. గృహస్థు పుత్రులఁ బడసి పున్నామనరకము తలంగుటయేగాక పితౄణవిముక్తిగూడఁ గాంచును. అందువలన మోక్షమార్గ మతనికి సుగమము కాఁగలదు. వాగ్దాలముని యయుతునితో నీ విషయ మిట్లు చెప్పెను—

దర్దురాంగనయందు సంతానసిద్ధి
నీకు నగుఁ గొంతకాలంబు నిర్గమింప

దాన నీదు పితౄణంబు తలఁగి శాప
మోక్షప్రాప్తియును గలుగు నాక్షణంబ.

ఈ విధముగా గృహస్థాశ్రమము మిగుల సత్కృత్యమైన దని నిరూపింపఁబడెను. అంతియేగాక గృహస్థాశ్రమదూషణము పతనహేతు వనియుఁ దెలుపఁబడెను—

అట్టి గృహమేధిధర్మంబునందు నీవు
కుత్ససేయుట నీ కీర్తిఁ గొదవ యొదవె
నొప్పునది యొప్ప దని పల్కు నుద్ధతులకుఁ
గసరి పై వచ్చు రాళ్ళపై గాలివైన.

అని యహంకారముచే గృహమేధిధర్మమును నిందించుటయే యయుతుని దోషమని తెలుపఁబడెను. ఆ దోషమునకు దండనముగా నతఁడు శాపగ్రస్తుఁ డయ్యెను. శాప మిచ్చినవాఁడు మహాముని. శాప మిచ్చుటకుముం దతని కయుతునిదోష మెట్టిదో తెలియక శాప మిచ్చినను "మునీనాం పున రాద్యానాం వాచ మర్థోఽనుధావతి" యన్నట్లు శాపముగూడ నతనిదోషమున కనురూపముగాఁ బరిణమించెను. అయుతుఁడు మధ్య నున్న గృహస్థాశ్రమమును వదలి బ్రహ్మచర్యమునుండియే సన్న్యాసాశ్రమమునకు లంఘింపఁదలఁచెను. ఇట్లు మండూకప్లుతి యొనర్చుటచే మండూకమవు కమ్మని ముని యిచ్చిన శాపమునకు సామంజస్యము చేకూరెను.

(3) ఈ గృహస్థాశ్రమమహత్త్వనిరూపణమున బోద్ధృబోద్ధవ్యబోధనల వైశిష్ట్యముగూడ సునిపుణముగా సూచింపఁబడెను. ఇందు బోద్ధలు మువ్వురు. అగస్త్యుఁడు, ఇంద్రుఁడు, వాధూలముని. ఈ మువ్వురును బోద్ధవ్యుఁ డగు నయుతునకు గృహస్థాశ్రమమును బోధించిరి. ఈ మువ్వురు నొకరికంటె నొకరు మహనీయులు. అగస్త్యుఁడు శివవివాహసమయమున సురాసురాదు లందఱు నొక్కదిక్కునఁ జేర

ధరణియంతయు నొడ్డగెడనైన దానిఁ గాపాడిన మహనీయుఁడు. ముల్లోకములఁ గాపాడువాఁ డింద్రుడు. వాధూలుఁడు బ్రహ్మనిష్ఠుఁడు. చరాచరమయ మైన నిఖిలలోకములకు నేడుగడ. ఇతనినిగూర్చి "పరతత్త్వసముద్బోధకబోధకలితుం డనియు నతని యాశ్రమపదము వానరప్రభృతులకుఁ జొరరాని దనియుఁ గవి వాక్రుచ్చెను. కావున నితఁడు వాసవునికంటె నధికుఁడే.

అగస్త్యమహాముని మొదటిబోద్ధ. అతని శిష్యసహస్రములోఁ బ్రయుతునిక్షమాకు లగు నయుతనియుతు లగ్రగణ్యులు. వా రాఁకలియు దప్పియు నెఱుఁగక, శరీరసంస్కారము బాటింపక, పగ లని రాత్రి యని పరికింపక, కూర్చున్నచోటినుండి కదలక వేదాధ్యయన మొనర్చిరి. క్రమముగా వారు "హృద్యానవద్యోదయజ్ఞానానూన విచారవాగ్వైభవ తేజఃక్షాంతిశాంతిప్రథా సమేతు"లైరి. అట్టివారికి దాతయు, గురుఁడు, దైవము, తల్లి, దండ్రియు నై యగస్త్యుఁ డెదురులేని విద్యాతిశయము రాఁజొనిపెను. విద్య పూర్తియైనది. బ్రహ్మచర్యాశ్రమము వదలి యే యాశ్రమమున వారు ప్రవేశించుట యనునది సమస్య. అగస్త్యునకు గృహస్థాశ్రమ, సన్న్యాసాశ్రమముల విశేషము తెలియును. తన శిష్యుల యోగ్యతయుఁ దెలియును. సర్వము నెఱింగియే సంసారమునం దుండి కర్మ మాచరించుచుఁ గ్రమముగా మోక్ష మధిగమించుటయే వారికి యోగ్య మైన కృత్య మని నిశ్చయించెను. విద్యలో వారిని సంపూర్ణులఁ గావించుటతో నతఁడు తనివినవలేదు. వారియందలి యాదరాతిశయమున వారి నుత్తమగృహస్థులనుగా గూడఁ జేయఁదలంచెను. గృహిణీ యోగ్యతయేగదా యుత్తమగార్హస్థ్యమునకు సోపానపదవి! ఈ భూలోకమున నెచ్చటను వారికిఁ దగిన కన్య లెవ్వరు లేరని తలంచి బ్రహ్మలోకమున కరిగి బ్రహ్మ నర్థించి యాతనికూఁతుల గాయత్రీ సావిత్రీ యను వారలఁ గొనివచ్చి యయుతనియుతులకుఁ జూపి "కుఱ్ఱలారా! బ్రహ్మను

వేఁడి వివాహార్థమై యీ కన్యారత్నములఁ గొనివచ్చితిని. జ్యేష్ఠానుపూర్విగాఁ బరిణయ మాడుఁ డని పల్కెను. నియుతుఁడు గురువు మాట శిరమునఁ దాల్చి వివాహమున కియ్యకొనెను. అయుతుఁ డట్లంగీకరింపక "దేవా! ననవిల్తుసాధననికాయమునకు వేలముపట్టును, అవగుణముల కెల్ల నేకైక నిలయ మైన యంగనాజనమువలనఁ గీడె గాని మేలు కలుగునా? తెలిసి తెలిసి తామే యిట్లు పలుకుట తగ"దని పల్కెను.

అగస్త్యున కిందు స్వార్థ మేమియు లేదు. శిష్యవాత్సల్యమె యతని నిందుఁ బ్రవర్తింపఁజేసెను. శిష్యులశక్తి నెంచియు, మేలు గోరియు నతఁ డీ కార్యమునకుఁ గడంగెను. అట్టియెడ నయుతునినిరాకరణ మతనికి దుస్సహ మయ్యెను. జడముడి వీడెను. కన్నుల నిప్పులు రాలెను. నిట్టూర్పు లగ్గలించెను. ఒడలంతయుఁ జెమర్చెను. కలవరం దలరచియుఁ బాము తానే యుడిగినట్లు శపింపఁదలంచియు నగస్త్యుఁ డుపశమిల్లి "నా యెదుట నుండక యావలికిఁ బొ"మ్మని గర్జించి యాకన్యల నిరువురను నియుతున కిచ్చి పెండ్లిచేసెను.

ఈ విధముగా నయుతునిగృహస్థాశ్రమమున దింపుటకై ప్రయత్నించి యగస్త్యుఁడు విఫలమనోరథుఁ డయ్యెను.

అయుతుని గృహస్థాశ్రమమున దింపుటకై ప్రయత్నించిన రెండవ బోద్ధ యింద్రుఁడు. అయుతుఁడు గురుకోపమునకు వెఱఁ గంది హిమవద్గిరిప్రాంతమున కరిగి మోక్షమును బొందుటకై తీవ్రముగా దపము సేయుచుండెను. ఇంద్రున కది నిప్పు త్రొక్కినట్లుండెను. అతనియుగ్రనిష్ఠను మాన్పఁదలంచి వృద్ధమహీసురవేషధారియై ముదుసలిభార్యతోఁగూడి కొందఱు శిష్యులు సమిత్కుశాదులు మోయుచుండ మఱికొందఱు సవత్స యగు ధేనువును దోలుకొని వచ్చుచుండ నయుతునియాశ్రమపదమునకు విచ్చేసెను. సాయంసంధ్యోపాసనకై నదీతీరమున కరుగుచున్న యయుతుని గలిసికొని కుశల మరసి, యతనియుగ్రతపమునకుఁ గారణ మడిగెను. అయుతుఁ డిట్లనెను.

ఆ. విషనిభంబు లైన విషయాభిలాషంబు
లెల్లఁ జెల్లఁ బెట్టి యేను బ్రహ్మ
చర్యధుర్యవృత్తి నవరించుచున్నాఁడ
నుగ్రతపము మోక్షమునకు కోర్కి.

ఇట్లయుతుఁడు పట్టుదలతోఁ దప మొనర్చుచుండెను. తపోగ్ని జ్వాల లోకసమునఁ బర్వి లోకభయంకరము లయ్యెను. ఇంద్రునకుఁ గలవొప్పి పుట్టెను. ఎందువలన? స్వార్థపరుఁ డగుటవలననా? లేక యయుతుని యభ్యుదయమున కసూయాగ్రస్తుఁ డగుటవలననా? కాదు. అయుతునకుఁ దీవ్రసంవేదనము లేదనియు, మోక్షమున కనర్హుఁ డనియు, నట్టియెడ నాతని యుగ్రతపము వ్యర్థ మనియు నతని తాత్పర్యము. తపస్సులకు విఘ్న మాచరించుట యింద్రునిస్వభావ మనియు, అతఁ డసూయాపరుఁ డనియుఁ గొందఱియభిప్రాయము. అది విమర్శనసహము కాదు. ధర్మరక్షణమే యతఁడు గావించు తపోవిఘ్నములకుఁ గారణము.

ఇట్లుపదేశింపవచ్చి యింద్రుఁ డాతనిచిత్తము నెన్ని విధముల నావర్జింపవలయునో యన్నివిధములఁ బ్రయత్నించెను. మొదట నతని సుముఖుని గావించుకొనుటకై యతనియందుఁ దన కభిమాన మున్నట్లు "నాయనా! నీతండ్రి ప్రియుతుఁడు నా మిత్రుఁడు. అతనిప్రాభవము వైభవము పెద్దల మెప్పు గాంచినవి. అతని జ్యేష్ఠపుత్రుఁడ వగుటచే నిన్ను చూడ నా కన్నుల కమృతము నానినట్లున్నది" అని పలికెను. ఇట్లు సుముఖుని గావించి మెల్లఁగా నతనిదోషముల నుద్ఘాటింపదొరకొని "కులధర్మమును వదలితివి. గురుపాదులకుఁ గోపము గల్గించితివి. అయినవా రందఱికి దూరమ వైతివి. నీ వొక్కఁడ విక్కడ నుట్టి గట్టుకొని వ్రేలాడెదవా!" ఇట్లాతనిదోషములఁ జేర్కొని మోక్షప్రవృత్తి తగ దనియు సంసారము సుఖప్రద మనియు బోధింపఁ

జొచ్చెను. "లోకములో నెంతటి జ్ఞానియైనను మన్మథునకుఁ దల యొ
వలసినదే. అతని నతిక్రమించుట యసాధ్యము పరాశరాదు లెం
గొప్పవారు! రాయివంటివారి హృదయములనైతము పూవులుగ
డొక్క నిముసములో నీరుగావించినాఁడు ఇఁక నీ వంటి పసిపాపల
గతి చెప్పవలయునా! సంసారములోఁ బడినవారికి మోక్షము మృ
మని తలంచితివి కాఁబోలు! జనకాదులు మన్మథసాధనసామగ్రిమధ్యమ
నుండియే మోక్షానందమును బొందలేదా? సన్న్యసించినంతమాత్రమ
మోక్షము సులభమనుకొంటివా? తలలు నున్నగాఁ జేయించుకొన
సన్న్యాసులు నయితము గాథాపురాణార్థములఁ దెలుపఁగల్గుదురు గా
ముక్తిని బొందఁగల్గుదురా? సంసారములో నమృతాయమాన లగు న
నల మన్మథకళాసర్వస్వశృంగారమును వర్ణించి వర్ణించి సారస్వతపట్ట
ద్రులు నేఁటికిని పారముగానకయున్నారు. అట్టి యంగనల విలాసవి
మాదుల నేమియు నెఱుంగని నీవు సంసారమును నిందించుట చూ
హాస్యాస్పదముగా నున్నది. గృహస్థాశ్రమములోఁ గల్గు సౌఖ్య
మత్తెందును లేదుసుమా! ప్రతిదినము పశుశాలలనుండి పా లిం
కే తెంచును. బహుధాన్యములు నేలఁ బండి యొఱగుచుండును
ఎడనెడఁ బెండ్లిండ్లు వడుగులు జరుగుచుండును. అడిగిన యాచకు
కృతార్థులై చనుచుందురు. పరిచారికాకోటి పనిపాటులు గావిం
చుండును. చుట్టములు చేరవత్తురు. గ్రామమంత య
దన్నాశ్రయించి యుండును. నిత్యనైమిత్తికములు చక్కఁగా సా
చుండును. హరిభుక్తము భార్య భక్తితోఁ బెట్టుచుండ భుక్తి గొ
టయే ముక్తి గాని నిద్రించుచున్నవాని వలె నరగన్నులు వడ, రా
వలెఁ గదలక మెదలక యోగనిష్ఠుఁడవై యుండుట ముక్తికా
సుమా".

ఇట్లు వృద్ధబ్రాహ్మణవేషధారి యైన యింద్రుఁ డయుతు
మోక్షమార్గమునుండి త్రిప్పి గృహస్థాశ్రమమునకు [illegible]

ములఁ బ్రయత్నించెను. అయితేఁ డానాఁడు గురువు శపించునేమో యని భయపడి తొలఁగిపోయెను. ఈ నాఁ డాతని కట్టిభయము లేదు. ఇంద్రుఁడు చూపిన ప్రతియుక్తికిఁ దాను బ్రతియుక్తిని జూపి ఖండించివైచెను. ఒకటికిఁ బది, పదింటికి నూఱుగా, యుక్తులఁ జూపి వాదము చేయు నయుతుని శక్తికిఁ బట్టుదలకు నింద్రుఁడు సంతసించెను; కాని యతనియపమార్గ ప్రవర్తనమునకు మిగులఁ బరితపించెను. ఇఁక నతనితో వాదము పెట్టుకొనిన లాభము లేదని తలంచి యతని యహంకారమును దూషించుచు నిట్లనెను - "అబ్బాయీ! నే నేదో మంచి మాటలు చెప్పఁదలంచి చెప్పితిని. నీవు వినకున్నఁ బోనిమ్ము; అహంకారమునఁ బెరిగి నీచమార్గమునఁ బోయెడి నదివలె నిన్నెవ్వ రాపఁగలరు! గురువునే గుఱుతింపని నీకు నే నొక లెక్కయా? అలమి గుడి మ్రింగువానికిఁ దలుపు లప్పడములు గావా? పులిని జూచి నక్క వాఁత పెట్టుకొన్నట్లు శుకాదుల ననుసరించుటకై ప్రయత్నింపకుము. అందని పంటి కాసపడి లాభమేమి? బొందెతోఁ గైలాసముపొందనగునా? నీ కెందుల కీ పట్టుదల!" అని పలికి విఫలమనోరథుఁడై యింద్రుఁ డచ్చోటు వాసెను. అక్కడనుండి వెళ్లెనేగాని యింద్రుని కతనితపస్సు తలనొప్పిగా నుండెను. తనచెంత నున్న కామధేనువుతో "మాయలు పన్ని యతని సంసారమున దింపు"మని చెప్పి తనలోకమున కరిగెను.

మూఁడవ బోద్ధ వాధూలమహాముని. కామధేనువు తా నీ పని స్వయముగాఁగాక భంగ్యంతరమున నిర్వహింపఁ బ్రయత్నించెను. మహాతపస్వి యగు వాధూలమునిని దనప్రయత్నమున కుపకరణముగాఁ బరిగ్రహించెను. ఇతరులు కోరినకోర్కెలఁ దీర్చు కామధేనువునకుఁ దన కోర్కెలఁ దీర్చుకొనుట యొక లెక్కకాదుగదా!

వెంటనే కామధేనువు లేవలేక యెత్తువడిన ముసలియావు రూపమును దాల్చి యయుతునియాశ్రమము ముందు పడియుండెను. అయితేఁ

డా యావును జూచి "మొన్న వృద్ధబ్రాహ్మణునివెంట వచ్చిన య
యిది! నిన్ననేటనే దీని కెంత దురవస్థ వాటిల్లెను", అని దానిపై
తలంచి యుపచారములు గావింపఁదొడఁగెను. నిరంతరము దాని కుప
రములు గావించుటచే నతనితపమున కే విఘ్నము వాటిల్లెను. ఉ
యుకార్యకరణశీలురకు సుఖము గల్గునా? ఆ యా వాతని యుపచార
లచేఁ దేఱుకొని బలిసెను. అచటఁ దాపసులు పెంచెడి నీవారపాకము
గందమూలములను దర్భలను నాశనము చేయఁదొడంగెను. తాపసు
పై కేమియుఁ బలుకనోడి లోలో నయుతుని నిందింపసాగిరి. బీద బలిసి
దెకాఁడైనట్లా యావువలనఁ గలుగు గోడవ భరింపఁజాలక యయుతు
దానిని దాపసాశ్రమమునుండి వెడలఁగొట్టఁదలంచెను. ఆవునకు
వేసి మెడలో లావుపాటి గుదెగట్టి తల్లత్రాడు చేతఁబట్టుకొని చావ
దుచు నావలికీడ్చుకొనిపోవుచుండెను. ఆ ధేను వాతఁడు పెట్టు బహు బ
లచే రేఁగి పరతత్త్వసముద్భోధకలితుఁడగు వాధూలమునీంద్రుఁ డు
వనములోఁ బడెను. ఇంద్రాదులకైనను నాతనివనము చొరరానిది.
ధేను వట్లు విజృంభించి యొడలంతటను బుట్టలుపెరిగి కానరాకు
వాధూలమునిని గట్టిగాఁ గాలితో మట్టి పాఱిపోయెను. సమాధినిష్ఠు
డైన ముని దానితాపుచే సమాధి చెడి కన్నులు తెఱచి చూడఁగ
జేతిలో నున్న గోవును విడిచి నిర్విణ్ణుఁడై యున్న యయుతుడు గ
వచ్చెను. తనతపోవిఘ్నమున కతఁడే కారణ మని తలంచి ఓరీ! దురా
వినయోర్జితి! మదాంధ! యెవ్వరుఁ జొరరాని నా వనమునఁ జొ
టయేగాక నా సమాధిగౌరవముకూడ వమ్ముచేసితివి. నీప్రాయమ
రూపము, గర్వము, నుడిపోవునట్లు ఖేతమవు గమ్మని శపించెను. దీనిఁ
యయుతుఁడు జరిగిన దంతయు విన్నవింపఁగా దివ్యదృష్టిచే నతఁడు చె
సదంతయు సత్య మని గ్రహించి వాధూలముని కరుణార్ద్రుఁడై.

నెను— "వత్సా నా చిత్తమున నిన్ను పాపహీనునిగాఁ జూచితిని,
గ్రహావేశమున నిన్ను దూఱితిని. అయినను నా శాపము తప్పదు.
నికై విచారింపకుము; దైవవశమున వచ్చిన కీడునకై వగవఁజనదు.
దియుఁగాక గృహమేధిధర్మమునందుఁ గుత్ససేయుటచే నీకీ కొదవ
ుదవెను. నీ విట్లు భేకమవై నృసింహదేవుని గొల్చుచుండుము. నీ
ద్పుట భేకాంగనపొందు కలిగి సంతానసిద్ధి యగును. దాన నీ శాపము
ోపాటు పితౄణము తొలంగిపోవును" వాధూలముని యిట్లు బోధిం
గా నయుతుఁడతని యాజ్ఞ శిరసావహించెను.

ఇట్లు మహనీయులైన ముగ్గురు బోద్ధలు గృహస్థాశ్రమమహత్త్వ
మును బోధించిరి. మహనీయు లట్టి బోధగావించుటచే గార్హస్థ్యము
శంసనీయ మని నిరూపిత మయ్యెను.

(3) ఇందు బోద్ధవ్యుఁ డయుతుఁడు. ఈ యుపాఖ్యానము
దివినవారికి కాపాతతః అయుతునియెడ సానుభూతి కలుగవచ్చును.
లవంతముగా నతనిసంసారమునకు డింపుట సమంజసము కా దని
ోఁచవచ్చును. చమవుచెప్పినకారణమున వగస్త్యుఁ డతనిజీవితములోఁ
ాడ జోక్యము కలిగించుకొని మొత్తో వల దని నిరాకరించుచున్నను
ంగముఁ మెడకుఁ గట్టు జంగమువోలెఁ గన్యను మెడఁ గట్టఁదలంచుట
ాడిగాదు. అట్లే యింద్రుఁడును నితనికిఁ దాపసులఁ గాంచిన దల
ుర్చును. వారి తపములకు విఘ్నము గావించుట యతని కలవాటు.
యుతుని తపోగ్నిజ్వాలలు స్వర్గలోకమునకుఁ బర్వెను. ఏమి కొంప
ునఁగునో యని యింద్రునకు భయము కల్గెను. కపటముగా వృద్ధ
ాహ్మణవేషముఁ జనుదెంచి యయుతుని తపమునుండి మరల్చి
ంసారమున డింపదలంచెను. తనబోధనల వినలే దని కోపగించి కామ
నవు నెట్లయిన నతని తపోభంగము కావింపు మని చెప్పి వెడలి

పోయెను. ఇది యన్యాయము. స్వార్థపరత్వము. ఇఁక వాధూ
త ప్పెవరిదో కూడఁ దెలిసికొనక యెదుటనున్న కారణమున నయ
శపించెను. ఈ విధముగా నిందలిబోద్ధలు ముప్వురు సమంజస
ప్రవర్తింపక యయుతునికి హానిచేసి రని సానుభూతికిఁ గారణము. వి
చినచో దీనికి విపరీతముగా భాసించును. అయుతుఁ డహంకారి.
విద్యాసముపార్జనము కావించునపుడు అశ్రమములలో నెల్ల స
సాశ్రమ ముత్తమ మైన దనియు మోక్షప్రాప్తికిఁ బరమసాధన మ
గృహస్థాశ్రమములోఁ జిక్కుకొన్నవాఁడు బురదలోఁ బడ్డ పశువు
బై కీవచ్చుట దుర్లభ మనియుఁ దెలిసికొనినవాఁడు. అందువలన
స్థాశ్రమమునఁ జిక్కుకొనక బ్రహ్మచర్యమునుండియే మోక్ష
మింప సంకల్పించెను. అగస్త్యుఁ డన్నివిద్యలు తనకు రాఁజొప్పిన
నని యాతనికిఁ దెలియక పోలేదు. గురు వైనచో మంచి బ
జేయఁదగును గాని యంగనాజనపరిచుర మైన సంసారమున
లేమి ? అడవుల నవయుఁ దపస్వికిఁ గడు సౌఖ్యమె కోవ సతికి
యిక తగునా ? "ఉర్వీధరము లెక్క యుఁటుక నే కుచకుంభ మొల్ల
తా నఁటుకు మరిన చెప్పి గురుఁ డేమి పనిచినఁ జేయలేన ! కా
సౌమ్యు మామక కాయకర్మగతులు; మొత్తో యనంగ లింగంబు
జంగ మన నింగనలఁ గూర్పఁజనదుగాక ! మా నియుతుఁ డిట్టి
బూనినఁ బూనుఁగాక. గృహస్థాశ్రమముకంటె మఱెయొక కీడున
గురువుగదా యని యతని మాటచొప్పున నుఁటిలోఁ బడుటకు నే
రింప" నని గురూపదేశమును నిరాకరించెను. తనయందలి యన
బుద్ధితో గురుఁడు కార్యోపదేశ మొనర్చుచున్నను నవ
గావున నయుతుని కాతనిమాటలు చెవి కెక్కలేదు. ఇవ్వి డన్ని
దనకుఁ దెలియు నన్న యభిప్రాయము కల్గెను. తెలిసి తెలిసి
తన్ను గోతిలో దించుచున్నాఁ డన్న విపరీతజ్ఞానముకూడఁ

ఇదియు నహంకారమువలనఁ గల్గిన దుర్బుద్ధియే. "ఏ నింతవాఁడ, నేనయి పూనకొన్న నేది కాకపోయెడిని. ఉగ్రతపము చేసి మోక్షము సాధించి తీరెద'' యని యహంకారములో నతఁడు హిమవంతమున కరిగెను.

అయుతుఁడు విద్యావంతుఁ డయ్యెనేగాని వివేకవంతుఁడు కాలేదు. యువకోత్సాహమే కాని యాత్మశక్తి నెఱుంగఁడు. విద్య పూర్తియగుటతో నన్నియుఁ దెలియు నను మిథ్యాజ్ఞానము కల్గెను. అధికారితారతమ్యమువలన నాశ్రమతారతమ్య మేర్పడు నని యతనికి గోచరింపలేదు. ఉత్తమాశ్రమ మైన సన్న్యాసమునకుఁ దా నసర్హుఁడ నను జ్ఞానము లేక గురువు తన్ను గోతిలో దింపుచున్నాఁ డని తలంచెను. గురు వెక్కడ శపించునో యని భయపడి యతని సమ్ముఖమునుండి తొలఁగిపోయెనుగాని యతఁడు శాంతముగా మాటాడినచో సమాధానము చెప్పగల్గుటకు నన్న యహంభావ మతనికి లేకపోలేదు. అహంకారము గలవారికిఁ బట్టుదల యెక్కువ. హిమవంతమున కరిగి యయుతుఁడు పట్టుదలలోఁ దప మొనర్చుచుండెను. తపోగ్నిజ్వాల లాకసమునఁ బర్వి లోకభయంకరము లయ్యెను. ఇంద్రున కీ తపమువలనఁ దలయేర్పు గల్గి వృద్ధబ్రాహ్మణవేషమున వచ్చి దాని మాన్పింపఁబూనెను. ఇంద్రుఁడు స్వయముగా వచ్చి మోక్షప్రయత్నమునుండి యయుతుని మరల్పుటకై పలువిధములఁ బ్రయత్నించెను. కాని యతఁడు తన వాదనైపుణ్యమును నెఱపి యొకటికిఁ బది, పదింటికి నూఱు యుక్తులఁ జూపి యాతనిమాటల నిరాకరించెను. ఇందయుతుని వాద మహంకార పూరితము. యుక్తికిఁ బ్రతియుక్తి చూపుటయందే యతని సంరంభము. దీని కొక్క నిదర్శనము — ఇంద్రుఁడు గృహస్థాశ్రమ మహత్త్వము నిరూపించుచు "జనకాదులు సంసారమునునుండియు మోక్షమును సంపాదించిరి. తీవ్రసంవేదన మున్న సంసారమునుండియు

మోక్షము పొందవచ్చును. అది లేనిచో సన్న్యాసి యయ్యు మోక్షము పొందలేఁ"డని చెప్పెను. అయుతుఁ డిందలిచివరభాగమున సమాధానము చెప్పక ప్రతియుక్తిగా "మోక్షము పొందినవాఁ జనకు నెంతు వేమి? అతనికంటె గొప్పవాఁడు శుకుఁ డున్నాఁడుగదా అతఁడు బ్రహ్మచర్యమునుండియే మోక్ష మందెను" అని పలికె అంతతో మారకున్న గొంత బాగుండును. మఱియొక యుక్తినిగూ జూప నెంచి యి ట్లనెను- "జనకునకు యాజ్ఞవల్క్యాదులు మో మార్గ ముపదేశించిరి. కావున నతఁడు పరముఖోపనత విజ్ఞాని. శుకుఁ జన్మబ్రహ్మవేత్త. అందువలన బరముఖోపనతవిజ్ఞాని కాడు." దయుతుని వాదదౌర్బల్యము గానవచ్చును. తన్ను శుకునితోఁ బోల కొనుచున్నాఁడు, బ్రహ్మచర్యమునుండియే సన్న్యాసమును స్వీకరించు తమ యిరువురికి సమానమే. గాని శుకుఁడు జన్మ బ్రహ్మవేత్త; ముఖోపనతవిజ్ఞాని కాదు. తానో యట్టివాఁడు కాడుగదా! అట్టియె నీ విశేషణముచేఁ బ్రయోజన మేమి? ఒకటికిఁ బది ప్రతియుక్త చూపుటకై యట్లు పల్కెను. అందియేగాని శుకునకు నీతనికి హస్తి శకాంతరము గలదు. వీరికిఁ గల యంతర మింద్రునకుఁ దెలియకపోలేదు అందువలననే "వ్యాసనుతాదులం దలఁచి వారికి మంగలిక మ్రింగెదు... చలం బది యేమి ఫల"మని చెప్పెను. ఇతని యహంకా మును దూపించుచు నింద్రుఁడు "ఇది వోలు నిది వోలదని దెల్పఁదెలియు యనదుఁ బోదువ? నిమ్నాభిముఖంబైన నీటి నెవ్వాఁ డోవు త్రి రొప్పగుచోటఁ దిరుగఁ జేయు? నలమి గుడి మ్రింగువానికిఁ దలు లప్పడములు గాకుండునే? అగస్త్యముని పసుపుమీఁదే యూరకిగుర మిన్ను ముట్టు నింత మేటికి నా మాట యెంతపాటి?" అని పలికె

అహంకారి దండనమునఁగాని సామ్య వాక్యములఁ జిక్కఁబడఁడని కామధేను ముఖమునఁ గార్యసిద్ధిఁ బడయ నూహించి మాయలుపన్ని చనెను.

అయుతుఁ డీపుకు గురూపదేశమును గారవింపలేదు. ఇంద్రుని మాట పాటింపలేదు. కావునఁ గామధేనువు పరీక్షచేసి మోక్షమున కితని యర్హతను బరీక్షింపఁ దలచినది. ఈ పరీక్ష కాగినచో మోక్షమే ఫలము. లేనిచోఁ బతనమే. కామధేనువు కదలలేని ముసలియావై యతనికంటఁబడెను. అయుతునకు జాలిపుట్టెను. జాలి యందఱికి నన్నిటియెడలఁ దగదు. మోక్షార్థి యైన యయుతునకు జాలి యేమాత్రము తగదు. అదియొక మమకారస్వరూపము. ఇదివఱకున్న యహంకారమునకీ మమకారము తోడయ్యెను. ఇఁక మోక్ష మెక్కడ? ఇప్పు డయుతుఁ డా యావున కుపచారములు చేయఁగడంగెను. దానితో నీతని తపమునకే విఘ్నము వాటిల్లెను. అతనిఁగూర్చి కవి యిట్లనెను—

"ఆసలన్నియు మొదలంటఁ గోసియున్న, గోఁచికట్టున కటువంటి గొడవగడన రాక, మెడఁజుట్టుకొనియె; నూరక యకార్య, కరణశీలుర కెప్పాటఁ గలదె సుఖము?" ఇట్లకార్యకరణశీలుఁ డగుటచే నయుతుఁడు మోక్షమున కనర్హుఁ డని ఋజువయ్యెను. మోక్షమార్గ మతఁ డనుకొన్నంత సులభము కా దనుటకు, కఠోపనిషత్ప్రమాణము—"క్షురస్య ధారా నిశితా దురత్యయా దుర్గంపథ స్తత్కవయో వదంతి" ఇట్లు కామధేను పరీక్ష కాగలేక యతఁడు పతితుఁ డయ్యెను. అదియే వాధూలశాపము. వల్మీకనిమగ్నుఁ డైన వాధూలమునిని దట్టి యతని సమాధి భంగముగావించి యావు పాఱిపోయెను. అయుతుని మూలమునఁ దన సమాధికి భంగము కల్గె నని తలంచి యతఁడు శపించెను. శాపముతో నయుతుని యహంకార మంతరించెను. అతఁడు మునిని బ్రతి

ఘటింపక సవినయముగాఁ దన నిరపరాధిత్వమును దెలుపుకొనెను, అవు చేసిన తప్పున కితని నిష్కారణముగా శపించితినా యని వాధూలముని దివ్యదృష్టిచే జరిగిన దంతయు గ్రహించి యది యావుతప్పు కాదనియుఁ దనతప్పు కాదనియు, అహంకారియై యకార్యకరణశీలుఁడైన యయుతునిదే తప్పని తెలియఁజేసెను. గార్హస్థ్య ముత్తమాశ్రమ మనియు దాని దూషించుట తగ దనియు, ఈ జన్మమునఁ గాకున్న శాపోపక్షితమైన భేకజన్మమున నైన గార్హస్థ్య మవలంబింపు మనియు నయుతునకు బోధించెను.

అయుతున కిప్పు డహంకార మంతరించుటచే ముని చెప్పిన దంతయు శిరసావహించెను. శిష్యస్వభావ మిచ్చట సూచింపఁబడెను. గురువు యథార్థవాది యని తెలిసియున్నను, గురువు యథార్థమే పలుకుచున్నను దాను దలంచిన దాని కన్యథా పల్కినచో నహంకారముగల శిష్యుఁడు విషయవిమర్శన మొనర్పక గురూపదేశమును దృణీకరించును. గురు వా విషయములోఁ బొరపడె ననిగాని తన కనర్థము చేయుచున్నాఁ డనిగాని తలంచును. పెద్ద లెవ రెంత చెప్పినను వాని మనస్సున కేమియు నెక్కదు. వాని వినిపింపవలెనన్నచో ముందుగా నతని యహంకారమును భగ్నము కావింపవలెను. తగిన దండనమునఁగాని యహంకార భంగము కలుగదు. దండ మైనను దాను తప్పుచేసితి నని తెలిసినప్పుడే ప్రయోజనకారి యగును. నిష్కారణముగా దండితుడనైతినని తలంచినచో నతని యహంకార మడుగుటకు బదు లుద్రేకించును. యుక్తసమయమున నొనర్చిన దండనమువలన నతఁడు పశ్చాత్తప్తుఁ డగును. అప్పు డొనర్చిన యుపదేశ మతని తల కెక్కును. అందువలననే యగస్త్యుఁడు శపింపఁదలంచియు నతని నిరపరాధిత్వము నూహించి తానై యుపశమిల్లి యాశ్రమమునుండి వెడలనడచెను. ఇంద్రుఁడుగూడఁ దన యుపదేశము వినలే దని నిరపరాధియగు నతనికి హానిసేయ నొల్లక కామధేనుముఖమునఁ గార్య

సిద్ధి గావింపఁదలఁచి వెడలిపోయెను. కామధేను వతని యకార్యకరణ శీలమును వ్యక్తముగావించి వాధూలశాపమున శగ్గము గావించెను. వాధూలముని మొదట శపించియుఁ బిమ్మట ప్రసన్నుఁడై యతని యహంకారమును గర్హించుచు నిట్లు పలికెను—

"ఇట్టి గృహమేధి ధర్మంబునందు నీవు
గుత్సనేయుట నీరీతిఁ గొదవయొదవె
నొప్పునది యొప్పదని పల్కునద్ధతులకుఁ
గసరి పై వచ్చు తాళ్ళపై గాలియైన"
"తానింత వాఁడ నేనయి
పూనుదునఁట యెద్దికాకపోయెడి నని సం
తైన ఫల మందఁ దీరదు
మానవులక కాదు వినుము మమర్త్యులకైనన్"

అయుతుఁ డప్పుడు పశ్చాత్తప్తుఁ డయ్యెను. ఇంద్రుని మాటలు ఖండించినట్లు వాధూలముని మాటలు ఖండించుట కతఁడు పూనుకొనలేదు. తా నిప్పుడు శాపోపహతుఁడు.నిరహంకారి. ఎదుటనున్న వాఁడు సర్వము నెఱింగిన వాధూలముని. అతని మాట కా దనుట యెట్లు?

ఈ విధముగాఁ గామధేను పరీక్ష కాఁగలేక యయుతుఁడు పతితుఁ డయ్యెను. కావున నయుతుని పాతిత్యము సకారణమగుటచే సానుభూతి విషయముకాదు.

(4) ఇందలి బోద్ధలు ముగ్వురు బోద్ధవ్యుఁ డగు నయుతునకు మూఁడు విధములుగా బోధించిరి. అగస్త్యుడు ప్రభుసమ్మితముగా బోధించెను. తా నొసర్చిన యుపదేశ మయుఁతుడు నిరాకరించినప్పు డతని బోధించుటకై యగస్త్యుఁడు మఱియొక మార్గ మన్వేషింపవలసి

నది. మాట విననిబంటుపైఁ బ్రభువు మండిపడిన ట్లయుతునిపై మ
పడి యాశ్రమమునుండి వెడలనడచెను. ఉపదేశ విషయము ప్రభు సమ
తత్త్వము ఫలప్రదము కా దని యిందువలన వ్యక్త మగుచున్నది.

ఇంద్రుఁడు మిత్రసమ్మితముగా నుపదేశించెను. అయుతుని య
దలి యాదరాతిశయముచే స్వర్గలోకమునుండి తానే విచ్చేసెను. ఉ
దేష్ట యాదర్శప్రాయుఁ డైనఁగాని యుపదేశ మెక్కుడుగదా! అంద
లన నింద్రుఁ డాదర్శకుటుంబి యయ్యెను. అతని వృద్ధమహీసుర వేషః
సంసార మెప్పటికి సన్న్యసింపఁదగినది కా దనియు, వృద్ధభార్యాసాహ
ర్యము వయస్సుతోపాటు దాంపత్య మతిశయించుననియు, గోసేవ శి
వాత్సల్యములు సంసారమున నానందకందము లనియు సూచించుచ
డెను. మిత్రునివలెఁ దా నెన్నో విధముల నయుతున కుపదేశించెన
ఉబ్బించియు, నూరించియుఁ, దప్పు తెలిపియుఁ, గోపించియుఁ, దుద
దూషించియు నతనికి బోధింపఁ దొడంగెను. ఎన్నివిధములఁ బ్రం
త్నించినను నయుతుఁ డహంయుక్తుఁడై యతనిమాటలు గీటునఁ బుచ్చెన
"ఇతఁ డహంకారి. సామవచనములఁ జిక్కుంబడఁ" డని తెలిసి 'దం
పాయమున నతని వశంవదుఁ గావింపు' మని కామధేనువునకుఁ దె
వెడలిపోయెను. మిత్రసమ్మితమగు బోధ వినీతులయెడనేగాని య
నీతులయెడ ఫలప్రదముకా దని యిం దభివ్యక్తమగుచున్నది.

కామధేనువు కాంతాసమ్మితముగా నుపదేశించెను. కాంత త
కోర్కె సాక్షాత్తుగాఁ గాక భంగ్యంతరమున వ్యక్తీకరించి నిర్వహిం
కొన్నట్లు కామధేనువు వాధూలముని ద్వారమునఁ గార్యోపదే
మొనరించి యభీష్టసిద్ధిఁ గాంచెను. కామధేను వతని యహంకార మ
కారముల బయటఁ బెట్టి యసమర్థుఁడు సంసారమును దూషించుచ
సన్న్యాసమునకుఁ గడఁగుచున్నాఁడు. వీనికిఁ దగిన శాస్త్రి యొనర్పు

న్నట్లు వల్మీకి నిమగ్నుఁడై తపోనిష్ఠగరిష్ఠాత్ముఁడై యున్న వాధూల మునిని మట్టి లేవఁగొట్టెను. అతఁడు లేచి శపించెను. పిమ్మట వినీతుఁడైన యయుతునకు సంసారమహత్త్వ ముపదేశించి భేకజన్మమున సంసార సుఖమును జూఱఁగొను మని యాదేశించెను. అయుతుఁ డతని యాజ్ఞను శిరసావహించెను. అయుతుఁ డట్లగుటంజేసి సన్న్యాసమునకంటె సంసారమె క్షేమమైన మోక్షసాధన మని నిరూపింపఁబడినట్లయ్యెను.

ఈ విధముగా బోద్ధ సర్వోత్కృష్టుఁడుగా నుండవలె ననియుఁ బోద్ధవ్యుఁడు నిరహంకారి కావలె ననియు, బోధనము కాంతాసమ్మితముగా నుండవలె ననియు, బోద్ధృబోద్ధవ్యబోధనములవైశిష్ట్య మిందుఁ జక్కఁగా సూచింపఁబడెను.

శివలీలా విలాసము

తృతీయాశ్వాసము

వ. ఇట్లిందిర సముద్రాంతర మందిరయగుచు సర్వంకషంబు నిజ విజృం
ణంబు తలచూపకుండె; నత్తరి లోకంబులు బహుదారిద్ర్యశో
బులఁ గీడ్పడియె. నిర్జరసమూహంబులు రాక్షసవిజయోత్సాహం
లచే నొచ్చి, చేడ్పడియె. యాగంబులుక్రియాపియోగంబులఁ జిక
మోడ్పడియె. ధర్మంబు పాపకర్మంబుల స్రుక్కి వీడ్వడియె; నత్తెఱఁ
తెరంగుపడ నిరీక్షించి, నిశ్చయించి పురందరప్రభృతులుపురస్స
తమునివిస్తృతులగుచు నార్తరక్షణ పరాయణుండు గావు
నారాయణుండు మమ్మురక్షించు; మాకుఁ దచ్చరణంబు
శరణం బని, తత్పరంబుగా వైకుంఠ పురంబునకుం జని,

సీ. శ్రుతిధురీణాగమ మతివింత పాటగా
          శయ్యాహివిభుఁడు మస్తకము లెత్త
పీతాంబరము నవస్ఫీతాతపంబుగాఁ
          జారునాభీరుహాజలజ మమర
శ్రీనిత్యలక్ష్మి ముచ్ఛ్రిత మధువ్రతముగాఁ
          గోమల నవపుష్పదామ మొప్ప
శేఖర మణికాంతిచంద్రిక పాగగా
          నల్లన నీ్లల ధమ్మిల్ల మమర
శంఖపద్మ కౌమోదకీశార్ఙ్గ ఖడ్గ
ముఖ్య దివ్యసాధనములు మూర్తలీల
మెలసి తనచుట్టుఁ గొల్వ నింపొందుచున్న
యవిరళ ప్రాభవుని రమాధవునిఁ గనిరి.

చ. కని ప్రణమిల్లి భక్తివశగౌరవ మొప్పఁగఁ బెక్కుభంగుల
న్వినుతు లొనర్చి రట్టియెడ నిర్జరవల్లభుఁ డర్థిఁ గేలు మో
డ్చినిటలవీథిఁ జేర్చి తగ సృష్టికి లక్ష్మి ఘటించుమాంద్య త
న్ననుగుణరీతి వేఁడిన జనార్దనుఁ డాదరభావ మారఁగా.

క. వారును దానును నప్పుడు
మేరునగంబునకు సరిగి మిగిలిన కణంకర్
నీరజగర్భుని నచటికి
వారక పిలిపించుటయును వచ్చె నతండున్.

వ. ఇట్లు వచ్చిన విరించిఁ గోడం దలపోసి, శార్ఙ్గపాణి నిలింపపరంపరలఁ జూచి, మందరమహీధరంబు గవ్వంబుగా దుగ్ధసముద్రంబున నిడి వాసుకిం దఱ్ఱత్రాడుగా నలవరించి, తన్మథనంబు గావించిన నభిమతసిద్ధులు సమకూరు నని పలికి, యేమును దోడుపడియెదము. మీరు రాక్షస వీరులవలని శాత్రవం బుడిగి మిత్రభావంబు నడపి, తత్సహితులగుచు మంథాచల సమారోపణంబునకుఁ ద్రోణంగుం డతిశీఘ్రుంబ కణంగుఁ డనుచు హీడ్క్యాలిపినం బురందర ప్రభృతు లందఱు నా జగత్పతు లిరువురకుం బ్రణామంబు నల్పి చని తదుపదిష్టప్రకారంబున.

ఉ. లీలఁ బులోమజంభక బలిప్రముఖాసురనాథులన్ యథా
ర్హాలఘు నామకర్మముల నాప్తుల మిత్రులఁ జేసి వారి న
వ్వేలుపు లెల్లఁ దోడుకొని వేడుక మందరశైలమున్ రమా
లోలతఁ దేరగాఁ జనిరి లోకహితార్థ విధాధురీణులై.

మ. చని వార ల్గని రాగబంధుర వరస్వర్బాలికాలోల లో
చన రాకాసితిమచ్ఛలోచ్ఛలదుదంచ త్స్యందవచ్చంద్రకాం
తనవాంభః ప్రకట ప్రభావపరిపూర్ణ వ్యాయతావాల మో
హన నానావిధ వృక్షజాలము భవిష్యన్మంథకుత్కూలమున్.

ఆ. అపుడు దితిజముఖులు నదితిజప్రముఖులుఁ
జిత్తములు తదీయ చిత్రమహిమ
కలరుచుండఁ జూపు లంగ సమాసక్త
హేలఁ జెలఁగుచుండ నిట్టు లనిరి.

మ. వరసింహాసనశోభి సన్మృగమదవ్యాలేపి శృంగారి బం
ధురఖడ్గప్రవిభాసి హేమకటకోదంచత్ప్రభాశాలి చా
మరతేజస్స్ఫుటహారి మంగళశిరోమాణిక్య సంపర్కి యీ
ధరణీభృత్కులచక్రవర్తి యొసఁగుఁ గాదా నస్మదీయార్థ

వ. అనుచుం జేర నరిగి, యమితోస్ఫారబాహాబలసన్నాహంబులుం
నృరాధిక సముత్సాహంబులు నితరేతర సముచిత క్రియాక
బులు నన్యోన్యచతురాలాపంబులుం జగురొత్తం దత్తరపడక
వేర్పడం బట్టి యగ్గిరి యెట్లునుం బెల్లగింపఁజాలక నిజస్వాంతం
చింతాక్రాంతంబులుగా నుండ నంత.

ఉ. ఆసమయంబునందు దితిజాదితిజశ్రమ మార్ప వచ్చెఁ బ
ద్మాసన జన్మకారణ వరాంబుజనాభుఁడు భక్తలోకర
క్షానముదగ్రనిర్మల యశఃఫలలాభుఁడు మంగళోజ్జ్వల
ద్వాసుఁడు వాసుదేవుఁ డతిధర్మనివాసుఁడు సంభ్రమంబున

ఉ. భూరిబలాఢ్యులయ్యు సురపూర్వసురేశ్వరు లొక్కచో
ద్భారవిభుగ్నభగ్నబలపౌరుషులై పడవైచి రుర్విఁ బ్రా
గ్భారవికీర్ణ ఘోరవరపాత సమగ్రగళన్మణిప్రభా
పూరము సత్పురాణవశభూజము మందరశైలరాజమున్.

క. గరుడగమనుఁడు దా శం
కగుఁడును నా ధరణిధరము కందుకలఘుతం
బొరయంగ నెత్తి నత్త్వ
స్ఫురణంబున వాహనాననమునఁ దగ నిడియెన్.

వ. తదనంతరంబు వారలందఱు పరస్పరాహ్లాదభాజను లగుచుఁ
కొల్చి చనుదేర నచ్చోటఁ గదలి.

మ. సరసీజాక్షుఁడు దుగ్ధవార్ధి కరిగెం జాగ్రత్పరక్ష్మావనీ
ధరయాదస్పమపాత్సంగణనజాతస్పర్ధికభ్యాగతాం

బరగజ్జాద్విగుణీభవద్ఘుమఘుమ ధ్వానార్భటిం దుర్గభం
గరవోద్భూతరయచ్ఛటానిఘటితాకాశస్ఫుటాంతర్ధికిన్.

మ. అతిచిత్రాంవహాలీల నిట్లుఁగి నేర్పారంగ నాభూమిభృ
త్పతి డించెన్ హరి మించెలర్ప లహరీపర్యస్తముక్తాఫల
ద్యుతి రమ్యస్థలహాఢచందనతరూద్భూతస్ఫురద్గంధ సం
తతి మన్మందగరుత్సమీరమగు తద్వారాశితీరంబునన్.

వ. అనంతశయనుం డనంతరంబ యాఖండలపులోమానులగు సురాసుర నాథులంజూచి, మీరిమ్మహీధరంబున సాగరంబు దరువుండు; శుభంబులు దొరకు; ననవుడు వార లుత్సాహ దోహలంబున.

ఉ॥ మందర మందఱుం గమనమంథరయుంబున నంబురాశిలో
నం దగ నిల్పి భూమిభరణక్షమసత్త్వవిలాసు వాసుకిం
బొందగ నేత్రభావమునఁ బొంపిరిపోవ నొనర్చి రంత గో
విందుఁడు దాల్చె నన్నగము వీపునఁ గచ్ఛపమూర్తిశాలియై.

వ. మఱియు నతం డాకొండ యొరగం బడకుండ ననురూపంబుసల్పి, తచ్ఛిఖరంబు సముద్దండ భుజాదండంబుల గ్రుచ్చిపట్టి, కరంబు తిరంబు గావించిన

మ. అట మంథాచలవేష్టితాహిపతి మాద్యత్పుచ్ఛమస్తంబు లొ
క్కట దేవాసురు లర్థిఁ బూని తరువంగాఁజొచ్చి రబ్ధి న్విశం
కటపర్యాయ సమాపకర్షణభవత్కల్లోల లోలత్వయు
క్ఛట లంభ్రంకషతం దలిర్పఁగ భుజాజాగ్రద్బలోదగ్రులై.

శా. శుంభత్సారులు వారు ద్రచ్చునపు డస్తోకభ్రమాటోపనం
జృంభత్ప్రౌఢి దలిర్ప నగ్గిరి సమాశ్లేషించె జంభారి దో
స్తంభాతిక్షత మాశుశుక్షణిమహాదంభోళి సంపాతభీ
త్సంభోది ప్రసవత్స్వపక్షభవపక్షాలక్ష్య శైలావళిన్.

వ. తదనంతర సమయంబున

మ. కలఁగెన్ దిగ్వియదంతరిక్ష బధిరీకార ప్రకారక్రియా
కలన స్మంథ మహీధర భ్రమణవేగక్షుభ్యదభ్యంతరా
కులితస్వాంత కుళీరకూర్మ శఫరీ కుంభీర కుంభీనసా
ద్యలఘుభ్రాంతిజలగ్రహానననముద్యద్దుర్భర వారావనుల్.
మ. సరి నిట్లుదఱు నొక్కపెట్ట కణఁకన్ సవ్యాపసవ్యంబులన్
దరువంగా వలమాన నాగపతి వక్త్రవ్యాప్తనిశ్వాసని
ర్భరవాతోత్థితవహ్ని యగ్రిచరదీవ్యల్లీలఁ గ్రాలం భయం
కరరీతిం బ్రభవించె నయ్యెడ మహాకాకోలమంభోనిధిన్.

తరలము—

భుగ భుగంచును దిక్కులంతను బొంగుధూమచయంబులుం
ధగ ధగన్మతి వాని మీఁదికి దాటునగ్నికణంబులుం
ఖగపతిం జని తత్సహాయుతఁ గ్రాలు మంటలుగాఁ గడుం
నిగనిగ న్విషమొప్పె సర్వము నింపునీలమరీచులన్.

శా. ఆ హాలాహల మంత నద్దవిడి మంథాద్రీంద్ర పక్ష స్ఫుర
ద్బాహాస్తంభుని దత్సమానతను విభ్రాజిష్ణు విష్ణుం దరో
త్సాహం బొప్పఁగ నాక్రమించె మహితాశ్చర్యంబుగా మంచి త
ద్దేహం బగ్గల మైన నీలరుచి నొందించె న్మదించెం గదన్.
క. కమలోదరుఁ బొదివియుఁ బొదు
వమి నొక్కట వేఁడ దనుజవల్లభులు ననం
భ్రమగతుల నన్నివంకల
గమనించిరి తద్విషంబు గని యాతురతన్.

వ. ఇట్లవష్టంభ విజృంభణనిరాఘాటం బగు కాలకూటంబు పజ్రియ
ధంబునం బోలెఁ బ్రభంజనంబును, ననలంబునుం బోలె నాశ్రయాశ
బును, నింద్రరత్నంబునుం బోలె నీలంబును, నగుచుఁ గొలంకులు ది
దను, దిక్కరులు నొగులను, సాగరంబులు మఱుఁగను, గాతుకం

లు దరుగను, జండగతినిండం బడసి లోకంబులం బ్రాప్తశోకంబుల గావించుసమయంబున నక్కడం దలలచీరలు మఱచిన సురాసురలును నిఖిలాభీలభయసంభ్రమంబు లెడలిన తపోధనులుంగూడం బడ నరిగి యెడదవ్వుల నిలిచి, శిషోద్భవంబునకు వెఱఁగుపడుచున్న యంబుజాసను శరణంబుఁ జొచ్చుటయు, నతండు వారి కిట్లనియె.

చ. అరుదుగఁ బూని యీ విషకృతాపదఁ బాపఁగ నోపు దక్షు లె
వ్వరు గల రాదిదేవుఁడు శివప్రద భావుఁడు బాలచంద్ర శే
ఖరుఁ డొకరుండు దక్క నరిగావున నిప్పుడ యేఁగి భక్తిమై
శరణము వేడగావలయు సత్కరుణాకరు నమ్మహేశ్వరుర్.

మ. అనుచుం గ్రక్కున వారుఁ దాను జని సాంపారంగఁ గైలాసమున్
గనిరొక్ ముందఱకంద రాస్ఫటలతాగారాంతరస్థత్వర
స్తన కుంభద్వయ లిప్తచందన హరిద్రాగంధ వద్గంధ వా
హనిర స్త శ్రమశంభు సేవనసమాయాతా ధ్వరోల్లాసమున్.

వ. అనంతరం బమ్మహాచలమధ్యభాగంబున నంబరభాగంబు గదిసి, యొప్పుమీఱిన రాచవారి పెద్ద మొగసాలముందట నిల్చి, యం దఱు నొక్కపెట్ట యూ ర్తస్వరంబుల నిట్లు లనిరి.

శా. అబ్రహ్మణ్యము విశ్వనాథ యయిదో యవ్యక్తమొట్టో నిశీ
శభృద్భానలనేత్ర కావుము కృపన్ సర్వజ్ఞ యాలింపు గం
గాభ్రాజిష్ణుసమూర్ధ దిక్కుగుము లోకారాధ్య కైకొమ్ము నా
నాబ్రహ్మోపనిషన్నియా యరయుమానందాత్మ మమ్మార్తులన్.

క. అని నానావిధ దీన
ధ్వని ముఖరత మ్రోయుచున్న వారలపలుకుల్
విని పిలువఁబంచె శంకరుఁ
డనితరసులభానుభావుఁ డందఱఁ గరుణన్.

వ. బ్రహ్మాదులు కలితాహ్లాదు లగుచు నగణితమణినముత్కరదీపంబుల మెఱయు లోపలి కొలువుకూటంబునకుం జని,

సీ. దాపటిమోకాల నేపారఁ బూనిన
పిన్నప్రాయపుఁ బాప పెండియమును
దోడల రొల్లియదండ బెడఁగారఁ గట్టిన
తొండంపుబద్దియ నుప్పటియును
నెంపపేరులలోన నింపారఁ గ్రుచ్చిన
మాటఃపెద్దజికంబు మానికమును
జడముడిచెంగటఁ జదురారఁ దోపిన
మవ్వంపుఁ గ్రొన్నెల క్రొవ్విరియును
నెమ్మి మొసలారు వలకేలఁ దమ్మియుండఁ
బొనఁగఁగట్టిన ముమొమ్మము పోటుముట్టు
కలిగి యొక పెద్దసింగంబు గద్దెమీఁద
గణఁకఁ గొలువున్నయట్టి ముక్కంటిఁ గనిరి.

గీ. అందఱును వారలంత నానందమొప్ప
సరణి నందంద యిలఁ జక్కఁజాగి మ్రొక్కి
హరుఁడు కరుణార్ద్రభంగి లెం డనిన లేచి
యంజలులు ఫాలవీథులయంద నిలిపి.

వ. తదనంతరంబ —

మ. ప్రకటానంద చిదుజ్జ్వలన్మహిమ మారన్ శాశ్వతాత్మ ప్రకా
శకకూటస్థనిరూఢి భూనియతి సూక్ష్మస్థూలభావంబులన్
సకలంబుం గనుచుండు దీవు వరహాసఖ్యాతివిభ్రాజివై
యకలంకస్థితి నిన్నెఱుంగఁ గలరా? యస్మాదృశుల్ శంకరా!

ఉ. ఒక్కొకమాఱు నీవు శుభయుక్తపరిసిద్ధిగ నిర్వికల్పతం
జొక్కక యింత లేక యతిచిత్రదయాదరశీల మెంతయున్
లెక్కకు నెక్కఁ గైకొనినలీలలు మాహృదయాంబుజంబులం
దక్కఁ గుపాస్తిచేసి ప్రమదంబు వహింతుము నిచ్చలున్ శివా!

వ. అని పెక్కు తెరంగులఁ బ్రస్తుతించిన విని శివుం డాదరించి మీ రార్తి నొంది వచ్చినకతం బేమి యనవుడు వనజాసనాదు లిట్లనిరి.

ఉ. దుగ్ధసముద్ర మేము ఘనదోర్బల మొప్ప మథించుచో నభో
దగ్ధరణిప్రపూర్ణసముదీర్ణ యుగాంత కృశానుభానుమ
ద్ధుర్ధరమై విషం బొకటి దుస్సహమై జనియించి సర్వమున్
దగ్ధము సేయఁ జొచ్చె సముదగ్రతదుగ్రకరాళకీలలన్.

ఉ. ఆవిషవహ్ని కోపక భయంపడి తన్మథనోద్యమంబునం
జేవయుఁ దక్కి యేము తలచీర యెఱుంగక పాఱుచుండఁగా
వావిరిఁ బోక నిల్చిన నవక్రసముద్ధతిఁ దచ్ఛిఖాచయం
బే వడి వానకాఁగ విసి యెంతయు విష్ణునిఁ జేసెఁ గృష్ణునిన్.

ఉ. కానఁ దదీయవర్షమునఁ గాలను జేలను లేక సత్కృపాం
భోనిధివైన నీశరణముం దగఁ బొందఁగ వచ్చినార మ
మ్లాన నిజప్రసాదగరిమంబు గరంబు దలిర్చుచున్న న
న్మానితపాదరేక్షణము మాపయి రూపుగఁ జాఁగ జూపవే!

క. విషధరకృతాంగభూషణ
విషమేక్షణ నీవ కాక విషధిజనితదు
ర్విషహావిషమ హాలాహల
విషభంజన మరయ నన్యవిషయమె చెపుమా?

గీ. వేయు నేఁటికి నేఁటికి విన్నవింప
కాలకాలా మహాభీలకాలకూట
శిఖి జగంబుల నెల్లఁ గ్రశించుచుండ
చిత్రగతి వచ్చి వేగ భంజింపవయ్య!

వ. అనిన విని భువనశంకరుండగు శంకరుం డందఱతోడ వెఱవకుండుం డని, అస్మదేకపరాయణుల నెన్నఁడు నాపదలు వొందనేరవు. మిమ్ము నీయార్తికిం బాపి రక్షించెద. భక్తపోషణకౌశలంబున వీక్షించెద నమఁగుం గదలి.

మ. సరయపక్రియ మొప్ప వాహనపరిష్కారంబుల న్మించు శా
క్వరరాజోత్తము నెక్కి యాశివుఁడు దేవవ్రాతముం దానవో
త్కరముం దాపససంఘముం గొలిచి రాఁగా వచ్చి యగ్రక్షితి
ఖరకాకోలముఁ గాంచె సర్వదహనాఖర్వజ్వాలజాలమ్మునన్.

శా. ముల్లోకంబులు సంతసింప నఁట యమ్ముక్కంటి మిన్నంటి య
త్యుల్లోదగ్రత నుండుచున్న గరళంబుం డాసి సరంభియై
యుల్లోలత్వఁ బూని పట్టె సతిసీలోద్భాసివిస్ఫూర్తియై
సల్లోనేరెడుపండు వోలె నది యొప్పారంగఁ బాణిస్థలిన్.

గీ. పాండురాంగుఁడు నిజకరపాత్రకాల
కూటవిషమున నెంతయుఁ గొమరుమీఱె
గండశైలసమాసక్తకాలజలధ
రమునఁ జెలువైన రజతశైలమునుబోలె.

వ. తదనంతరంబ.

ఉ. ఎక్కువకంటి వేలుపు మునీంద్రసురేశ్వర దానవప్రభుల్
పెక్కువతోడ దేవ హర భీహర మోహహర యంచు నందఱుం
గ్రక్కునఁ బ్రస్తుతింప నవగాఢవిజృంభణఁ గాలకూటమున్
గ్రక్కున మ్రింగె విశ్వమునకుం బ్రమదోత్సవ మావహిల్లఁగాన్

క. కర ముగ్రం బిది లోనికి
సరిగిన నుదరస్థభువనహతి యగు ననుచున్
భరితకృపఁ గుత్తుకనయా
హరదేవుఁడు దాల్చె నెరయుహాలాహలమున్.

చ. వెలివిరిదమ్మిమొగ్గకడ వేడ్క వసించిన చంచరీకమున్
సలలితశంబపార్శ్వమునఁ జిక్కఁగ నిల్చినయింద్రనీలమున్
వలనుగ గెల్చి మేచకనవప్రభతోడ మహేశకంధరా
స్థలి విలసిల్లె నవ్విషము చాల మనోహరలీల నత్తఱిన్.

శా. భ్రాంతి న్వీడ్కొనిరె సమస్తదివిషద్రక్షోగణస్వాంతముల్
శాంతిం గైకొనియె న్మునీశ్వరమనస్సంజాతసంతాపముల్
గ్లాంతిం బాసె వసుంధరాస్థలీగగనచక్రంబు లుద్యజ్జయా
క్రాంతి న్మించె గపర్ది యాక్రియ మహాకాకోలముం గ్రోలినన్.

వ. అంతఁ బద్మాక్షపద్మగర్భులు మౌళికీలితాంజలిసందర్భులగుచు ననిమిషముని దనుజనాయకులతోడ నాగరళకంధరునకుం బాదప్రణామంబు లాచరించి, యిట్లని విన్నవించిరి.

చ. యుగవిగమంబునం బ్రబలు నుగ్రతరజ్వలనంబువోలె బి
ట్టెగసి కరాళకీలముల నీహరిదంతర మెల్లఁ గప్పుచున్
జగములఁ గాల్చునిప్పటివిషంబు గుటుక్కున మ్రింగినట్టినీ
యగణితలీల నెట్లు గొనియాడఁగ నేర్తురు నీలకంధరా!

ఉ. వాలినయమ్మహాగరళవహ్నికి నోర్వఁగ లేక నల్లడం
దూలి నిరంతరార్తిగతిఁ దొట్రిలి యున్నమముం దయారసా
స్ఫాలితవృత్తి వచ్చి యిటు చక్కఁగఁ బ్రోవఁగ నీక చెల్లె నిన్
బోలినవేడ్క నెయ్యెడలనుం బొడఁగానము నీలకంధరా!

వ. అని మఱియు నానాప్రకారంబులం దన్నుం బ్రశంసించిన విని యాశివుఁడు వారల నాదరించి, మీర లింక భయంపడవలదు; మథనంబునకు దొరకొనుండు; భవదభిమతంబులు దొరకొను నట్లు గావింతు ననవుడు, నెప్పటియట్ల యందఱుం గణంగి రానమయంబున.

సీ. నవ్యవిభావిభ్రమవ్యాజితాదభ్ర
శరదభ్రమైన యుచ్చైశ్శ్రవంబు
లాలితకైలాస లీలాసముల్లాస
గుణవాసమగు సభ్రకుంజరంబు
సతతాభిమతపూర్ణవితరణాద్భుతవర్ణ
నోదీర్ణమైన చింతోపలంబు

నిశ్చలసౌదామనీ వల్లికాభూమ
రుచిధాముగు నప్సరోగణంబు
ధానసంధాన విభ్రాజమానమైన
పారిజాతప్రముఖతరుపంచకంబు
గామదోహదకళాపరిసీమమైన
సురభియును నుద్భవించె నాశరధియందు.

క. ప్రస్తుతరుచిదినమణి యగు
కౌస్తుభమణియును నితాంతకమనీయశ్రీ
నిస్తంద్రుం డగు చంద్రుఁడు
శస్త్రగతి న్మఱియు నందు సంభవ మొందెన్.

వ. తదనంతరంబ.

సీ. అలఁతితుమ్మెద లేల నిలిచియున్నవి యొకో
లోలత నలచంద్రుమోల ననుచు
మరునిసింగిణు లేల నరిఁగూరినని యొకో
కేవలముగు జాలకేళి ననుచు
వజ్రపుష్పంబేల వలనొందినది యొకో
నలువారు నద్దంబు నడుమ ననుచు
కోకయుగంబేల కుదురుకొన్నది యొకో
కడులేతతీఁగయగ్రమున ననుచు
రమణఁ గొసియాడఁ గురులు ఫాలమును బొమలు
నక్షియుగళంబు నాసయుఁ గ్రముముతోడ
నొప్పునిందిరయును జరారోగమరణ
హారిణీయునైన సుదతియు నందుఁ బుట్టె.

వ. ఇట్లభిరామంబగు పదార్థస్తోమంబులు జన్మించినం జూచి విశ్వప్రభు డగు నవ్విభుం డాదరంబున

సీ. తాళమానక్రియామేళనం బేపార
దైవతారావనాదము లెలర్ప
మంద్రమధ్యమతాళ మధురిమం బరుదార
గంధర్వగీతరాగములు చెలఁగ
మంగళోదారవాక్సంగమం బేపార
సిద్ధమునీంద్రు లాశీర్వదింప
వివిధాభినయకళావివరణం బింపార
నప్సరస్త్రీలు నృత్యములు సలుప
నతులనవహారిసౌరభ్య మలరఁ గల్ప
తరులు గల్పప్రసూనాక్షతములు సల్ల
నిందిరాదేవి నవ్వారిజేక్షణునకుఁ
బెండ్లి సేయించెఁ గరము సంప్రీతితోడ.

వ. తదనంతరంబ యతనికి నలంకారార్థంబుగాఁ గౌస్తుభరత్నం బిచ్చి, అమృతం బమరులకు, నాసవం బసురులకు నిచ్చి, సుధాకరు రావించి, పూర్వసరణి నిశాధిపుం గావించి యైరావణంబు నుచ్చైశ్శ్రవంబును నాదిగాఁ దక్కినవన్నియు నెప్పటియట్ల నిలింపపతి కలవరించి, యంపజ నిలువం బంచి, మరలి కైలాసంబున కరిగె నిమ్మార్గంబున.

క॥ పరగఁగ విషభక్షణ మను
పరమేశ్వరులీల భక్తిఁ బఠియించినఁ ద
త్పరతను వినినను వారికిఁ
బొరయవు దురితము లభీష్టములు సమకూడున్.

ఆ. వినుఁడు సముచితముగ వివరింతు నిటమీఁద
నభవు డవధరించినట్టి లీల
యది దలిర్చుచుండు నవనిఁ జక్రవర్తిదా
నాహ్వాయంబు తోడ నంద మగుచు.

వ. సముద్రమథనానంతరంబ రమాభారతీశ్వరులు మంథానధారాధరంబు గొనిచని యెప్పటిచోటన తిరంబుగా నిలిపి, సురాసురవీరుల వీడ్కొలిపిన నిజాలయంబులకు మరలి చని రాసమయంబునం బులోమశంబర ప్రభృతులగు దానవపతులు నిజగురుండగు భార్గవుం గాంచి నమస్కరించి యిట్లనిరి.

ఉ. తారుచు నేము నొక్కపరిఁ దరిచ్చితి మబ్ధి వినష్టధర్మసం
చారులు నిర్జరుల్ మథనజాతములైన పదార్థముల్ మఱిన్
నేరుపుతోడ నన్నియును నెట్టన తామె పరిగ్రహించి యిం
పారుచు నేఁగినారు మఱి యానవ మొక్కఁరు నొల్లరాత్మలన్.

క. కలసిన సిరియును గొందురు
చలమతిఁ జముతోడ నేము సంగరధరణిం
దలపడఁగ నోప మనియెడు
తలఁపు గలుగఁ బోలుఁ దగవు దప్పుట యరయన్.

క. అవి పాలిండని వారిం
దవులం బనియేమి యిపుడ దాడిగఁ జని యా
దివిజతతిఁ దోలి యన్నియుఁ
దివుటం గొనివత్తు మేము తేజం బలరన్.

వ. అనిన విని నయమార్గగుణాపకుం డసురాధిపులం జూచి యిట్లనియె.

క. తత్తర మొప్పదు పనియెడ
నుత్తములకు ఘనవిచారయుక్తాత్మలకున్
జిత్తమున మెచ్చి లీలా
యత్తముగా లక్ష్మి కడుఁ బ్రియంబునఁ బొందున్.

చ. ముదుసలివారిఁ జేరిన సముజ్జ్వలరూపవిలాసలీలలన్
జదురగు కాంతవోలె నసితంబును బాయక కోరు పంకజా
స్పదమును ముష్కరాత్మత విచారము సేయని మూఢు గావున
న్వదలరు పెద్దలెల్ల నయవృత్తని తాంతనిబద్ధభావమున్.

గీ. తవిలి సామభేదదానదండంబుల
పరఁగితోడఁ జెలువు చతురపురుషు
సిరి భజించుచుండుఁ జెలఁగి సోపానమా
ర్గమున వచ్చినట్టు రమణతోడ.

వ. అట్లు గావున బుద్ధిమంతుని నొక్కని సరసి తొలుత నిలింపులపాలికిఁ బంపుట కార్యంబు. వారలు మాత్సర్యంబున నీకుఁ బెనంగంబడినఁ గడిమిం దలపడి, సంగ్రామంబున గెలిచి, తత్పదార్థస్తోమంబు నపహరింతముగాక యనుచు గురుండు వలుకు ననునయ వచనంబులకు నలరి యాదానవనాయకు లందఱు నొక్క కింకరుం బిలిచి, తగిన మాటలుగఱపిన వాఁడును నమరావతిపురికిం జని, కొలువులోపల నున్న సురేశ్వరునిం గని యిట్లనియె.

క. దనుజేంద్రులు తమమాఱుగ
నను నీకుం జెప్పుమనిన నయభాషణము
ల్వినిపింతు నేను నీవని
పనుపడఁగా వినఁగఁదగు సుపర్వగణేశా!

చ. శరనిధి మీరు మేము సదృశశ్రమయూఢిన తచ్చివార మం
దరుడుగఁ బుట్టినట్టి సుమహచ్ఛుభవస్తువులెల్ల మీర ని
ష్ఠురగతిఁ బుచ్చుకొంటి రది చూచినఁ బాడితెరంగె యందు నె
వ్వరు సహకర్మకర్ముల వంచనసేయఁగ నుత్సహింతురే?

క. ఇంతేటటనైను మా కవి
నంతసమునఁ బాలు తెండు చనియెదమటుగా
కొంతయు బంటుతనంబునఁ
బంతంబులు వలుకఁ దలఁచుభావం బైనన్.

శా. ధన్వారంభితశంక్రియాఘుమఘుమధ్వానంబు లాటోప మొం
దన్వర్ణ్యన్యపదద్రధేభఘనయూథస్ఫీతసన్నాహమా
ర న్వాజిప్రకరోర్మిజృంభ మొదవ న్నక్షుశ్చమూమత్సరో
దన్వత్పూరము ముంచు నేఁడు రయసంధానంబుగా నాకమున్.

వ. అనిన విని విగతరోషవికారముఖుం డగుచు శతముఖుండు నసురదూ
తోడ మునిశాపవశంబునం బడిన మాసొమ్ములు మథనకరణంబు
నుచితభంగిఁ బరిగ్రహించినారము. తమకు వానికిం బనియేమి? తా
మాకుం దొడఁగుట యాశ్వర్యాజ్ఞ నింతియు; యివ్విధంబు దలంప
రణంబున కంతఃకరణంబునఁ దలంచిరిగాక యే మనుచు వానికిం గ
నిచ్చి యనిపినం జనియె నంత నిక్కడ.

ఉ. అక్కము దప్పి యిట్టిగతి నాదితిజాధిపుఁ డాడినట్టిదు
ర్వాక్యము లన్నియు న్వినియు వారణ వారలఁ బోరఁ గెల్వఁగా
శక్యముగాదొ యౌనొ యని సన్మతిఁ జూచి మదించి సంశయా
ధిక్యముతోడ వాసవుఁడు దేవగురుం బిలిపించి యిట్లనె.

ఆ. అసురనాథు లబ్ధియం దుద యించిన
వరపదార్థసమితి వచ్చుఁ దమకుఁ
బా లటంచు దూతఁ బంపినా రింక నె
య్యది ప్రవర్తనీయ మనుడు నతఁడు.

క. కడునుర్మదు లసురేంద్రులు
విడువరు సామమునఁ జలము వేగమె భేదం
బొడఁబడదు వార లందఱుఁ
గడిఁదిమగ లనేకకార్యకర్తలు సగుటన్.

ఆ. దానకలన మన్న తలఁపంగ నమకూడ
దెట్లనినను వార లితరధనము
లొల్ల రబ్ధిలోన నుదయించినవి దక్క
నవియు మనము నిచ్చు టనుచితంబు.

క. కడపటియుపాయ మొకటియు
కడచటఁ జేయంగ వలయుఁ గర్జం బని లో
నొడుతు మని వారు వచ్చినఁ
బొడువుం డెదిరించి దైవమును దోడుపడున్.

వ. అనివిచారించుకొని రణంబునకు సన్నాహించి రంత రాక్షసనాథులు నపారచతురంగబల సమేతులగుచుం గదలి నాకంబుమీఁద విడిసిరి. నిర్జరలోకపాలురును జతు ర్విధసేనాపరంపరలతోడ దృఢసమరశీలు రగుచు నెదురు వేలంబు వెట్టి రట్టియెడ

సీ. మొఱయించునప్పుడు ముంగలివిండ్లల
మొనపరి మొరపంబు లురుములుగను
జళిపించునప్పుడు తళుకును నడివాల
మెలపడి మెఱుపులు మెఱుఁగులుగను
గమియించునప్పుడు క్రందుతావునఁ బడు
బెడిదంపుటడుగులు పిడుగులుగను
తగడించునప్పుడు తగుల మొందక చను
వాలంపకోలలు వానలుగను
నలఘురాక్షససేన గ్రీష్మావసాన
కాలసంభూతజీమూతజాలమనఁగ
పటుతరామరనివృ్తిప్రతాప
దవహుతాశను నణఁపఁ దత్పరత నరిగె.

ఉ. అంతట వజ్రియాదిగ దిశాధిపులందఱు నొక్కపెట్టదు
ర్దాంత చతుఃప్రకార బలరాజి సమాజసముద్ధతిన్ భయం
బింతయులేక దుష్ట దనుజేశ్వరవర్గముఁదాకి రోలిఁ గ
ల్పాంతము నప్పు డంబునిధియావలి నీరధిఁ దాఁకు చాడ్పునన్.

క. చలమున సురదానవబల
ములు లోపలబిరునుఁ జందములు గల సుభటుల్
తలమీఱి యెదిరి పోరికిఁ
దలపడిరి కరంబు బాహుదర్ప మెలర్పన్.

ఉషా పరిణయము

పసపులేటి రంగాజమ్మ.

క॥ కలఁగుచు నుండెడివేళను
గలలోపలఁ గలసినట్టి కాంతుం డెదుటన్
నిలిచినయటువలెఁ దోఁపఁగ
పలుమఱు నెచ్చెలులతోడ భ్రమయుచుఁ బలికెన్.

సీ॥ అంతఃపురంబున కరుగక వచ్చిన
దిట్టను జూడరే తెఱవలార?
తన మానధన మెల్ల మును గైకొనినయట్టి
చోరుని జూడరే సుదతులార!
పలుమాఱు మోవాని పలుగంటి చేసిన
జూటును జూడరే బోటులార!
చెక్కిలిఁ గొనగోరఁ జీరలు చేసిన
యీ ధూర్తుఁ జూడరే యింతులార!

తే॥ గీ॥ తొడలపై నుంచి పుక్కిటి విడె మొసంగి
కళలఁ జొక్కించి మిక్కిలి గారవించి
కంతుకేళిని నను గూడ రంతుకాఁడు
ఎదుట నున్నాఁడు చూడరే ముదితలార!

సీ॥ జూటుకాఁ డగు వీఁడు జాఱిగిపోవకయుండఁ
దోయజాక్షిరో! తల్పు మూయుమమ్మ
కన్నగాఁ డగు వీఁడు కదలిపోవకయుండఁ
బడఁతి పండిట గ్రుచ్చి పట్టవమ్మ
పంచకుం డగు వీఁడు వదలిపోవకయుండఁ
జంచలాక్షిరో! యడ్డగించవమ్మ

దిట్టవై తగు పేఁడు తేలిపోవకయుండ
సతివ! పేరేమని యడుగుమమ్మ

తే॥ గీ॥ సారిది సలపోతుటేఁగకుఁ జోరఁగరాని
యిచ్చటికి నేఁటి కీ వేళ వచ్చి తనుచు
మంచిమాటలచే పీనిమనసుతెలఁపు
కలువకంటిరో! తేటగాఁ దెలియవమ్మ!

వ॥ అని మఱియు ని ట్లనియె.

సీ॥ కన్నె పాయముదానఁ గదిసి నా మోవిని
బలుగంటి సేతురా! భయము లేక
ఆటపాయముదాన నగడుగాఁ జన్నులఁ
గొనగోరు లుంతురా! కొంకు లేక
ముద్దరాలను నేను ముద్దుచెక్కిలి నొక్కి
జీరలు సేతురా! చింత లేక
గోలను గాఁగిట గ్రుచ్చి నీ సరిపెన
గుఱుతులు నింతురా సరకులేక

తే॥ గీ॥ ....
....
....
....

సీ॥ పుక్కిటివిడె మిచ్చి బుజ్జగించిన నీకు
మోహ పీయనైతినా! మోహనాంగ!

కడిఁది ప్రేమను నన్ను గాఁగిలించిన నిన్ను
        గుబ్బల నొత్తనా! కోడెకాఁడ
చెక్కిలి నొక్కినఁ జెలరేఁగి నందిట
        నెలవంక లుంచనా! నీటుకాఁడ
సమరతులను నన్ను సారెన వలయించ
        నుపరతి సేయనా యొఱపుకాఁడ
తే॥ గీ॥ నేర మేమిర నా మీఁదఁ జేరి యింత
        తామసించిన నింత తాళఁగఁగలనె
        కాఁగి లీయర! నా సామిఁ గరుణ మీఱ
        భావజున కొప్పగింతురా! ప్రాణనాథ!
సీ. అల చకోరము వెన్నె లతివ కిచ్చినయట్లు
        మోవి యొసంగరా! మోహనాంగ!
చెలువ (తోఁ) గోకిల చెలఁగి పల్కినయట్లు
        మాటాడరా! వేగ నీటుకాఁడ
హంస తామరతూఁడు నబల కిచ్చినరీతి
        మణుఁగులు గొఱి కీర! మన్నెరాయ!
జక్కవపెంటితో జతగూడినటువలె
        రతి నేలరా నన్ను రంతుకాఁడ
తే. గీ. ననయు వాసనయును గూడి తనరినట్లు
        లొప్పమీఱిన యీ చల్వచప్పరమున
        నలరు చాసీతివగలచే నసఁగి పెనఁగి
        కోర్కె లీడేర్చరా! నేఁడు కోడెకాఁడ!.

సీ. పొలఁతి యెవ్వతె చేరి బుద్ధులు చెప్పెనో
పలుమాఱు నేఁ బిల్వఁ బలుకవేమి
పూఁబోఁడి యెవ్వతె బోధించెనో నీకుఁ
బ్రేమఁ గౌఁగిటఁ జేర్చ పెనఁగవేమి?
లేమ యెవ్వతె దయ లేకుండఁ జేసెనో
తీయని కెమ్మోవి యీయవేమి?
చెలువ యెవ్వతె నీదు చిత్తంబుఁ గలఁచెనో
చెక్కిలి ప్రేమతో నొక్కవేమి?
తే. గీ. ఎవ్వతె మరులు పుట్టించె నెనఁగ నీకు
నెయ్య మమరంగ నను జేరఁదియ్యవేమి!
భావజాకార నీ దైన భావ మేమి?
తెలియఁ బల్కర నీ వింకఁ దేటగాను,
సీ. ప్రేమతోఁ జక్కెర వెట్టి లాలించిన
చిలుకలె వెగటుగాఁ బలుకసాగె
నా మొలదోఁటలోనను వృద్ధిఁ బొందిన
యళులె ఝంకృతుల నన్నళుకుచేసె
నటన గుల్కంగ నే నడపించు నంచలె
ప్రతికూలగతు లయ్యె భావమునకుఁ
బూఁటపూఁటకు నీళ్ళుపోసి పోషించిన
లతికలె మరునమ్ములపాదులయ్యె
తే. గీ. పాములకుఁ బాలు పోసిన పగిది నింటి
నంత పెంచిన కనికర మింత లేక

పంత మలరంగ నేఁ డల పంచబాణుఁ
గూడి యాకార ! నామీఁద దాడివచ్చె.

వ. అని యా దనుజరాజపుత్రి వనజవైరిం జూచి యిట్లనియె.

క. క్షీరాంబుధి జనియింపుచు
శ్రీరమణికి నన్న వగుచుఁ జెలఁగిన నీకఁ
క్రూర మగు సెకలు చల్లుట
నా రుద్రునిశిరముఁ జేరు నా వగసుమిా!.

వ. అని పల్కినయనంతరంబ యా బాణపుత్రి పంచబాణు
నుద్దేశించి

క. చలికరువలి నెచ్చెలి వై
మెలమిఁ హరితసయుఁ దనఁగ సిల నెగడిన మో
కలువలచెలిమేనల్లుఁడ !
చెలువల నిటుఁ నేచ నీకుఁ జెల్లునె ? మదనా!.

తే॥ గీ॥ బాణునకు నోడి చనిన గీర్వాణు లెల్ల
మకరకేతన! నిను వేఁడ మచ్చరించి
చెలఁగి నామీఁద దాఁడి వచ్చినవిధంబె
తెలిసె లే కున్న నీ కింత ద్వేష మేల?

క॥ అని మదను మదనుబలముల
మనమున నిందించి మగువ మాటికి దూలన్
విని నెచ్చెలు లందఱు నా
దనుజాధిపపుత్రిఁ జూచి తగ నని రెసమిన్

క॥ అల చిత్రరేఖ మనతోఁ
దెలిపినయటువంటె న ప్తదినములు గడచెన్

తెలతెలవాఱఁగ వచ్చెను
గలఁగకు మిదె పటముఁ దెచ్చెఁ గమలదళాక్షీ
వ॥ అని నెచ్చెలు లచ్చేడియ నూఱడించు సమయంబున
చ॥ పలుమఱు కాఁక నింపుచును
బాణతనూభవ నింత యేఁచఁగా
బలితనయుండు వేగఁ దన
పై నిఁక నెక్కడ దాడి వచ్చునో
చలమున నంచు వెల్లనగు
చందురుచందనకు చూచి మాటికిన్
వెలయఁగ నవ్వినట్టు లర
విందములున్ వికసించె నత్తరిన్
చ॥ ఎనయఁగ నా మొదన్ దిరిగి
యా దనుజుల్ భయపెట్టు లోకముల్
మనుమని బ్రోవఁగా దనుజ
మర్దనుఁ డీడకు వచ్చి నిచ్చలున్
దనుజుల కీ మొగ్మనంగితని
దండన సేయునో యంచు జారె నాఁ
జనియెను రాత్రి యంతటను
జక్కనసూరుఁడు తోఁచెఁ దూర్పునన్
చ॥ పురమున సాయకాసురుఁడు
భూరిబలంబున లెక్కసేయకే
హరివరశౌర్యుఁ డై యలరు

న య్యనిరుద్ధుని నక్షగించినన్
దురుసగు వేయిబాహువులు
ద్రుంచు మటంచును బంప వచ్చు నా
హరికరచక్రిమో యనఁగ
నంబుజమిత్రుఁడు దోఁచె నంతటన్

వ॥ ఇట్లు సూర్యోదయం బైన యనంతరంబ యా యుషాక
న్యయు నొప్పుమీఱు నొక్క చలువచప్పరంబందుఁ గప్పుర
గంధులుం దాను గొలువై యుండి చిత్రరేఖరాక కెదురు
చూచు నెచ్చెలులతో ని ట్లనెను.

సీ॥ అలవిభునామంబు నన్వయక్రమమును
నెన్నఁడు నే విన నిందువదన!
వానివయోరూపవరవై భవంబులు
చూడ నెన్నఁడు నేను శోభనాంగి!
తలఁపున నొకనాఁడు తలఁచని ప్రియుఁ డేల
కలలోన వచ్చెనే కంబుకంఠి
కలగన్నవారికిఁ గాఁకలు రెట్టింప
వలపులు బుట్టునా వన్నెలాఁడి
తే॥ గీ॥ ఇట్టి విరహాంబునిధి దాఁట నేది తేప
చిత్రిరేఖయు రా దాయెఁ జెలిమిమీఱి
నేమి సేయుదుఁ దా నెవ్వ రింకఁదనకు
నిమిష మే డయి తోఁచెను నీరజాక్షి!

వ. అని యుషాకన్య పారంబు లేని విరహాభారంబున నెచ్చెలు
లతోడ ముచ్చటలాడుచునుండె నంతకమున్నయక్కడ.

సీ. రాణించు లత్తుకరసమును సంకును
హాళిది కాటుక వచ్చ:యాదిమైన
వన్నియలను పైఁడిగిన్నియలను నించి
బాగుగా ఘటియించు పటమునందు
సారిదిబంతులు గాఁగ సూత్రముల్ పావణించి
జోకగాఁ గప్పున రేక దీర్చి
యమర నవ్యైయెడలందు వన్నెలు నించి
యమరదైత్యాదిభావములు వెలయ

తే. గీ. వారివారికి నగు నలంకారములును
వారివారికిఁ దగునట్లు వస్త్రమాల్య
ములును గనుపట్టునట్లు నేర్పున లిఖించెఁ
జిత్రతరలేఖ యైన యా చిత్రరేఖ.

వ. ఇవ్విధంబున

సీ॥ ఆ సఖమణి సప్తవాసరమ్ములలోన
నట్లన గీర్వాణయక్షవరుల
దనుజముఖ్యులను గంధర్వకిన్నరులను
మహిని బ్రసిద్ధులౌ మనుజపతుల
భావంబు మీఱఁ గొప్పపటంబునను వ్రాసి
యా పటంబును గొంచు నతిజవమున
నెప్పుడెప్పు డటంచు నెదురుచూచుచు మదిం
గలఁగుచుండెడు నుషాకన్యఁ జేరి